# హాస్యవల్లరి

2013 - 2014





శ్రీ

కౌముది

మీ ముంగిట్లో సాహితీ వెన్నెల

www.koumudi.net

ప్రచురణ సంఖ్య: 104



కౌముదిలో 2013 నుంచి 2014

వరకూ

ప్రచురితమైన జోక్స్ సంకలనం




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు**

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### భగవద్గీత

**హరికథ చెప్పే పెద్దమనిషి** ఆ రాత్రి గ్రామస్థులతో చెప్పాడు

"రేపు భగవద్గీత మీద ప్రవచనం చెబుతాను. మీరంతా అందులోని పంతొమ్మిదో అధ్యాయం చదువుకుని రండి" అని.

మర్నాడు హరిదాసు గ్రామస్థులని అడిగాడు.

"మీరంతా నే చెప్పినట్లుగా భగవద్గీతలోని పంతొమ్మిదో అధ్యాయం చదువుకుని వచ్చారా?"

"చదివాం" గ్రామస్థులంతా ముక్తకంఠంతో చెప్పారు.

వాళ్ళవంక దీక్షగా చూసి చెప్పాడా హరిదాసు

"ఇవాళ అబద్ధాలడితే వచ్చే నష్టం గురించి చెబుతాను. ఎందుకంటే మీరంతా అబద్ధాలకోర్లు. గీత పద్దెనిమిదో అధ్యాయంతో ముగుస్తుంది. అందులో పంతొమ్మిదో అధ్యాయం లేనే లేదు..!"

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"అమ్మమ్మా..ఈ** రోజు వందమీటర్ల పరుగు పందెంలో పాల్గొంటున్నాను..నన్ను దీవించవూ?"
"తప్పనిసరిగా నువ్వే గెలవాలి నాయనా.. కాకపోతే కాస్త ముందూ వెనకా చూసుకుని కాస్త నెమ్మదిగ పరుగెత్తు.."

❀❀

**వంద ఇంటర్వ్యూల** కెళ్ళిన సీనియర్ నిరుద్యోగి నిత్యానందమ్ని కొత్తగా డిగ్రీ పాసయిన సదానందం కలిశాడు. ఇంటర్వ్యూల గురించి ఎలా ప్రిపేరవ్వాలో తెలుసుకోవాలని సలహా అడిగాడు.
"అలాగే..నా అనుభవంలో తెలుసుకున్నదేమిటంటే - మీరు బ్యాంకు ఉద్యోగానికెళితే ఎక్స్‌రే కిరణాల గురించి, తెలుగు పండితుడి ఉద్యోగాని కెళితే అంతరిక్ష యాత్రల గురించి, గుమస్తా ఉద్యోగానికెళితే ఛందస్సు గురించి బాగా ప్రిపేరవ్వండి.." అసలు రహస్యం చెప్పేశాడు నిత్యానందం!

❀❀

**"మా పనిమనిషి** కప్పుని మింగేసిందిరా.." జంబులింగం మిత్రుడితో చెప్పాడు.
"అయ్యో అలానా ? మరి డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళకపోయావా?"
"ఎలా తీసుకెళ్ళడం? అప్పటికే గెంతుకుంటు చాలా దూరం వెళ్ళిపోయింది..!"

❀❀

**"కొలంబస్** గురించి మీలో ఎవరైనా ఏమైన చెప్పగలరా?"
"అతను అమెరికాని కనిపెట్టెను. అతడు బహు పొదుపరి"
"అమెరికాను కనిపెట్టాడు బాగానే ఉంది. మరి పొదుపరి అని ఎందుకు చెబుతున్నావు?"
"కాకపోతే అన్ని వేల మైళ్ళ దూరాన్ని నావలో ప్రయాణం చేసిన వాడిని ఏమనాలి టీచర్?"

❀❀

**"మన ఆఫీసు** బాగుపడాలంటే నాకో మంచి ఆలోచన వచ్చింది సార్.. అలా చేస్తే బావుంటుంది.."
**"గుడ్!** ఐతే నీకు ఫేర్‌వెల్ పార్టీని ఎప్పుడు ఏర్పాటు చెయ్యమంటావు?"

**"నాయనమ్మ** కళ్ళకు అద్దాలు కావాలేమో..నాన్నా?"
"ఎందుకురా బాగానే కనబడుతున్నాయి కదా!?"
"అదికాదు నాన్నా..వాషింగ్ మెషీన్ నీ ప్యాంట్లు ఉతకడం చూసి టీవీలో బాక్సింగ్‌మ్యాచ్ చూస్తున్నానకుంటోంది!"

**అడవిలో తపస్సు** చేసుకుంటున్న మునీశ్వరుడి దగ్గరకి ఒక దొంగ వచ్చి నిలుచున్నాడు.
"నా దగ్గరకెందుకొచ్చావ్ నాయనా? నేనసలే సర్వసంగ పరిత్యాగిని.."
"మీ కోసం కాదు స్వామీ.. దేవుడేమైనా ప్రత్యక్షమైతే ఆయన ఒంటి మీద నగల సంగతి కాస్త చూసుకుందామని!!"

**"1947** సంవత్సరంలో ఏం జరిగిందో గుర్తుందా?"
"నిన్న జరిగిందే నాకు గుర్తుండి చావదు..ఇంక 1947లో ఏం జరిగిందో ఎలా గుర్తుంటుంది?"

**"రైళ్ళు ఆలశ్యంగా** నడుస్తుంటే ఇంక టైమ్ టేబుళ్ళెందుకు?" ప్రశ్నించాడు విసిగిపోయిన ప్రయాణికుడు.
"రైళ్ళు సమయానికి నడిస్తే స్టేషన్లో విశ్రాంతి గదులెందుకు?" తాపీగా సమాధానమిచ్చాడు స్టేషన్ మాస్టర్.

**"జంబులింగం..**నిన్న నేను పనిచేసే హోటల్లో బీరు ఎవరు ఎక్కువతాగుతారో పోటీలు పెట్టారు.."
డోసుబాబు చెప్పాడు.
"అలానా? ఐతే సెకండ్ ప్రైజ్ ఎవరికి వచ్చింది?"

**కొత్తగా పెళ్లైన** రమాకాంత్, రమణీసుందరి సినిమాకి వెళ్ళారు.
"వెనుక సీట్లో మూలగా ఉన్న సీట్లు అడగండి.." రమణి భర్తతో చెప్పింది.
"ఒకవేళ నువ్వు చెప్పిన సీట్లు దొరక్క పోతే?"
"పోనీలెండి..అప్పుడు సినిమా చూద్దాం.."

**"నువ్వు మీ ఆయనకి** కాఫీలో విషం కలిపి ఇచ్చావు కదా. అది తాగున్నప్పుడైనా జాలి వెయ్యలేదా?"
"వేసిందండి..!"
"ఎప్పుడు?"
"ఆయన రెండో కప్పు కాఫీ అడిగాక..!"

**"ఏమిట్రా** పొద్దున పదింటికే ఆవులింతలు వస్తున్నాయి?"
"మరే ..ఆఫీసు టైమైంది కదా!"

**అర్థరాత్రి** పూట భార్య భర్తని లేపి
"ఏవండీ..కిటికీలోంచి చూడండి. ఏదో దెయ్యం చూస్తున్నది.." అంది భయం భయంగా!
"నువ్వు చూస్తున్నది అద్దమే బాబు..సరిగ్గా చూసి పడుకో.."

"**బుడుగూ** నీకు పుట్టింది తమ్ముడా? చెల్లాయా?"

"చెల్లాయే అనుకుంటున్నాను. ఎందుకంటే అమ్మ రోజుకి రెండుసార్లు పౌడర్ రాస్తోంది..!"




## నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### తాజానవల

**ఓ స్వామీజీ** రైల్లో ప్రయాణిస్తుండగా, అతన్ని తోటి ప్రయాణీకుడు అడిగాడు "జేమ్స్‌బాండ్ తాజా నవల మీరు చదవలేదా?"

"లేదు"

"అయితే వెంటనే చదవండి. అది రిలీజయి వారం రోజులే అయింది.."

"మీరు శ్రీకృష్ణుడి భగవద్గీత చదివారా?" వెంటనే ప్రశ్నించాడు స్వామీజీ.

"లేదు.."

"అయితే మీరది వెంటనే చదవాలి. అది రిలీజ్ ఐ ఐదువేల సంవత్సరాలు దాటింది..!"

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"నాకు ఓ పదివేలు** అప్పుకావాలి..ఇవ్వగలవా?" అడిగాడు అప్పారావు.

"పదివేలా? అంత పెద్ద అవసరం ఏమొచ్చింది?" జంబులింగం ప్రశ్న.

"అవసరం చిన్నదే కానీ..మళ్ళీ మళ్ళి అవసరం ఐనప్పుడల్లా అప్పుకు వెళ్ళలేం కదా..అందుకని.." అసలు రహస్యం చెప్పాడు అప్పారావు.

❀❀

**తండ్రి మంచాన పడ్డాడు.** కొడుకుల్లో ఓ కొడుకు వచ్చి "నాన్నా..ఆస్తి పంపకాలు చేసెయ్యకూడదూ..?" అడిగాడు.

"ఇప్పుడంత అవసరం ఏమొచ్చిందిరా?"

"ఏం లేదు.. మాకు ఏమీ మిగలకుండా స్తి మొత్తం నీ వైద్యానికే అయిపోతుందేమోనని భయం" అన్నాడు కొడుకు.

❀❀

**"ఏమయ్యా ప్రతిరోజూ** ఆలశ్యంగానే వస్తుంటావు ఆఫీసుకి?"

"ఏం చేయను సార్.. రోజూ పెందలకాడే వద్దామనుకుంటున్నాను. కానీ.. బయలుదేరే సరికల్లా ఎవరో ఒకరు తుమ్ముతున్నారు.." నొచ్చుకుంటూ చెప్పాడా గుమాస్తా!

❀❀

**"నాన్నోయ్..నేనో** కొత్తవిషయం కనిపెట్టాను తెలుసా?"

"ఏమిట్రా బుడుగూ?"

"మనుషులకంటే రైళ్ళే తెలివైనవి.."

"ఎలా?"

"మనం ఏదైనా తెలియని ప్రదేశానికి వెళితే తప్పిపోతాం. కానీ రైళ్ళైతే తిరిగి అదే స్టేషన్‌కి వచ్చేస్తాయి..!"

❀❀

**"మా అల్లుడికి** మరీ అనుమానం..కోపం రా.."
"ఏం జరిగింది?"
"నిన్న పొద్దున పలకరింపుగా నవ్వా..అంతే! నన్నుచూసి నవ్వుతావా అని అలిగి వెళ్ళిపోయాడంతే!"
"అసలు అల్లుణ్ణి చూసిన తర్వాత నీ మొహంలో నవ్వెలా వచ్చింది?"

❀❀

**"ఏంటి గురూ..**ఎన్నడూ లేనిది ఇవ్వాళ మారు వేషంతో దొంగతనానికి బయలుదేరావేంటి?"
"ఇవాళ కన్నం వేయబోయేది మా ఇంటికే..!"
"???"

❀❀

**"సిగరెట్ తాగే వాళ్ళకన్నా** పక్కనుండి అది పీల్చేవాళ్ళకు కాన్సర్ వచ్చి చచ్చే అవకాశం ఎక్కువట!" చైన్ స్మోకరైన భర్తతో అంది ఆండాళ్ళు.
"అందుకేగా నేను తాగేది.." తాపీగా చెప్పాడు ధూమపాన రావు.

❀❀

**"కట్నం పాతికవేలేగా!** అదనంగా పదిరూపాయలిచ్చారేంటి?" పెళ్ళికొచ్చిన బంధువు ఆశ్చర్యపోతూ అడిగాడు.
"ఓ..అదా..!? మా అల్లుడు ఆటోడ్రైవర్ లే..మీటర్ మీద పదన్నమాట!"

❀❀

**ఓ అమ్మాయి నదిలో పడి** మునిగిపోతూ "రక్షించండి..రక్షించండి" అంటూ చేతులు పైకెత్తి అరిచింది.
" నీ అరుపులు వినబడకపోయినా పైకెత్తిన నే చేతులు కనిపించాయి కాబట్టి సరిపోయింది. లేకపోతే చనిపోయేదానివి. మొత్తానికి చివరి నిమిషంలో అలా చేతులు పైకెత్తాలని ఎలా ఐడియా వచ్చిందమ్మాఁః అన్నాడొకాయన ఆమెను ఒడ్డుకి చేరుస్తూ.
"అయిడియానా? పాడా? చేతులకి పెట్టుకున్న గోరింటాకు పాడైపోతుందని ఎత్తానంతే.." అందా అమ్మాయి తన చేతులు చూసుకుని మురిసిపోతూ.!

❀❀

**"నువ్వు క్లాసులో** ఎప్పుడూ చివరి బెంచీలో కూర్చుంటున్నావు. అదే నాకు దిగులుగా ఉంది డుంబూ?"
"మీరేం బెంగపెట్టుకోకండి నాన్నా..క్లాసులో ఎక్కడ కూర్చున్నా మాస్టారు అందరికీ ఒకేలా పాఠాలు చెబుతారు.." బదులిచ్చాడు డుంబు.

❀❀

**"డాక్టర్ గారూ..**నాకు మూడూ కళ్ళజోళ్ళు రాసిచ్చారేమిటి?"
"ఒకటి దూరంగా వుండేవాటిని చూడ్డానికి, ఇంకోటి దగ్గరగా ఉండేవాటిని చూసేందుకు, మూడోది ఈ రెండూ కనిపించకపోతే వెతుక్కోవడానికి!"

❀❀

**"డబ్బుల్లేకుండా** చైనీస్ హోటల్‌కి వెళ్ళి టిఫిన్ తినడం పొరబాటయి పోయిందిరా.."
"ఏం చేసారేమిటి?"
"పది పాముల్ని నా దగ్గర పడేసి వాటి చర్మాలని వలవమన్నారు.."

❀❀

**"మీ సినిమా** కామపిశాచికి శతదినోత్సవాన్ని సెన్సార్ ఆఫీసులో నిర్వహించారట..ఎందుకని?"
"అది వందరోజులు ఆడింది అక్కడొక్కచోటే!"

❀❀

**"నాన్నగారూ..** నేను డాక్టర్ నయ్యాను..ప్రాక్టీసు మొదలుపెట్టబోయే ముందు మీ సలహాకూడా తీసుకుందామని.."
"తప్పనిసరిగా బాబూ.. ఎవరికైనా సరే ప్రిస్క్రిప్షన్ అర్థం కాకుండా వ్రాయాలి. బిల్లు మాత్రం అర్థం అయేలా వ్రాయాలి..గుర్తుపెట్టుకో.."


❀❀

**ఇద్దరి తాగుబోతులు** రోడ్డుమీద నడుచుకుంటూ వెళుతున్నారు.

"నీ పేరేమిటోయ్?" అడిగాడో తాగుబోతు.

"తెలియదు."

"ఓహో! చాలా మంచిపేరు..!"




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### మనసులో కోరిక

**లంచ్ సమయంలో** ఒక ప్రైవేటు కంపెనీ యజమాని, అతని ఆఫీస్ మేనేజర్, ఫేక్టరీ మేనేజర్ ముగ్గురూ ఓ రోజు ఆఫీసులో , కంపెనీ వ్యవహారం గురించి చర్చిస్తుండగా ఓ కోయవాడు వాళ్ళ దగ్గరకి వచ్చాడు. వాళ్ళకో వేరు చూపించి, దాన్ని చేతికి కట్టుకుంటే, వారు కోరుకున్న కోరిక తీరుతుందని , దాని ధర పదివేల రూపాయలని చెప్పాడు.

"ముందు ఇందులో నిజం వుందో లేదో పరీక్షించి తెలుసుకున్నాక కొనేది లేనిది ఆలోచిస్తాను" చెప్పాడు ఫేక్టరీ మేనేజర్.

వెంటనే ఫేక్టరీ చేతికి ఆ వేరుని కట్టి చెప్పాడు, కోయవాడు

"ఇప్పుడు పరీక్షించుకోండి"

ఫేక్టరీ మేనేజర్ తన కోరికని బయటికి చెప్పాడు.

"నేను వెంటనే గోవాలోని ఫైవ్ స్టార్ హోటల్ లో నా కుటుంబ సభ్యులందరితో , నెల రోజుల అద్దె అడ్వాన్స్‌గా కట్టిన గదిలో ఉండాలి."

ఫేక్టరీ మేనేజర్ అక్కడినుంచి తక్షణం మాయమయ్యాడు.

"నన్ను పరీక్షించు" చెప్పాడు ఆఫీస్ మేనేజర్.

అతని చేతికి కూడా కోయవాడు ఆ వేరుని కట్టాక చెప్పాడు ఆఫీస్ మేనేజర్.

"నేను వెంటనే అమెరికాలోని నా కొడుకు ఇంట్లో నా కుటుంబ సభ్యులందరితో, నా జీవితాంతం సరిపడేటన్నీ డాలర్స్ తో ఉండాలి"

వెంటనే ఆయన కూడా అక్కడ నుంచి మాయమయ్యాడు.

"మీరూ పరీక్షించుకోండి"

కోయవాడు ఆ కంపెనీ యజమాని చేతికి ఆ వేరు కట్టగానే ఆయన ఇలా కోరుకున్నాడు

"నా ఫేక్టరీ మేనేజర్, ఆఫీస్ మేనేజర్ ఈ రోజున లంచ్ అవర్ అవగానే మళ్ళీ ఇక్కడ ప్రత్యక్షం అవ్వాలి"..!! *

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఇదేమిటండీ..** పళ్ళు పీకమని మీ దగ్గరకి వస్తే , మీరు మైసూర్ పాక్ ఇచ్చి తినమంటారేమిటి డాక్టర్?" దంతవైద్యుడిని అమాయకంగా అడిగాడు జంబులింగం.
"నేను చెప్పినట్లు చెయ్యండి.. మీ పళ్ళు ఊడకుండా ఉంటే అప్పుడు నన్నడగండి.."

ꕥꕥ

**"అదేమిటోయ్** మీ ఆయన్ని గురూ అని పిలుస్తావ్..అసహ్యంగా లేదూ?"
"తప్పేముందీ..మీ ఆయన పేరు మంజునాథ్ ఐతే నువ్వు మంజూ అని పిలవడం లేదూ..!? మా ఆయన పేరు గురునాథ్ కాబట్టి గురూ అని పిలుస్తున్నాను.."

ꕥꕥ

**"ఇన్నేసి అబద్ధాలాడుతున్నావు,** ఎవరు నేర్పించారోయ్?" మేస్టారు అడిగారు కుర్రాడిని.
"ఎవరూ నేర్పించలేదండీ..మా నాన్న గారి నుండి వంశపారంపర్యంగా నాకు అలవాటయిందండీ.." అన్నాడు కుర్రాడు.
"అలాగా..ఇంతకీ మీ నాన్నగారేం చేస్తుంటారు?"
"లాయరండి.."

ꕥꕥ

**"భార్య పోయిన** రెండో రోజునే పెళ్ళి చేసుకున్నావా?" అడిగాడు జంబులింగం స్నేహితుడ్ని.
"సంతోషాన్ని ఎక్కువకాలం దాచుకునే మనస్తత్వం కాదు నాది.." స్నేహితుడు చెప్పాడు అసలు రహస్యం.

ꕥꕥ

**"వెంకటేశ్వర** క్లాత్ మర్చంట్స్‌లో నీ కోసం నాలుగు పట్టుచీరెలు దొంగతనం చేసి తీసుకొచ్చానోయ్.."
"అలాగా! మరి వాళ్ళు నాలుగు పట్టుచీరెలకి ఒక బిందె ఉచితం అని ప్రకటన చేస్తున్నారు కదా, మరి మీరు బిందె తీసుకురాలేదే!?"

ꕥꕥ

**"మా ఆయన** నన్ను స్కూటర్ మీద ఎక్కించుకుని ఎన్ని మలుపులు తిప్పుతాడో..నాకు చాలా భయమేస్తుందనుకో.."

" మా ఆయన స్కూటర్ ఎక్కకుండానే ఇంట్లో కూర్చునే ఎన్ని మలుపులు తిప్పుతారో!?"

"అదెలా?"

"మా ఆయన టి.వి. సీరియల్స్ కి కథలు రాస్తుంటారు.."

**"నాకు టెన్నిస్** గురించి అంతా తెలుసు" గొప్పగా చెప్పాడు జంబులింగం.

"అవునా..ఐతే టెన్నిస్ బేట్‌లో ఎన్ని చిల్లులుంటాయో చెప్పుకో చూద్దాం.." "కొంటెగా అడిగాడు స్నేహితుడు.

**బుడుగు:** నువ్వెప్పుడైనా ఏడుపొచ్చేలా నవ్వావా?

**బబ్లు:** నవ్వాను

**బుడుగు:** ఎప్పుడు?

**బబ్లు:** ఓ సారి మా పక్కింటి ఆంటీ కాలుజారి పడిపోయింది. అది చూసి నేను బాగా నవ్వాను. నేను నవ్వడం ఆమె చూసింది. అంతే ..ఆ తరువాత నేను ఏడ్వాల్సి వచ్చింది.."

**రోడ్డుకి అడ్డదిడ్డంగా** అన్నిటినీ గుద్దుకుంటూ వెళుతున్న కారుని ఫాలో అయి పట్టుకున్నాడు ట్రాఫిక్ పోలీసు.

"నీ కసలు కారు డ్రైవింగ్ వచ్చా.." డ్రైవర్ సీట్‌లో కూర్చున్న జంబులింగం మీద అరిచాడు.

"లేదు.ఇప్పుడే నేర్చుకుంటున్నా.." అన్నాడు జంబులింగం

"మరి నేర్పించే వాడేడీ..?" కోపంగా అడిగాడు పోలీస్.

"ఇ.. ఇది.. ఇదీ..కరస్పాండెన్స్ కోర్సు.." భయపడుతూ చెప్పాడు జంబులింగం!

**"ప్రియురాలిని** సంతోష పెట్టాలంటే ఏం చేయాలి?" స్నేహితుడిని అడిగాడు జంబులింగం.

"ఏముందీ.. ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఆమెను ఇంటికి పిలువు.." చెప్పాడతను.

మరుసటి రోజు జంబులింగం " మాఇంట్లో ఎవరూ లేరు. రమ్మని" ప్రియురాలికి ఫోన్ చేశాడు.

ఆమె వెళ్ళింది. నిజంగానే ఇంట్లో ఎవరూ లేరు!!!




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — మల్లాది వెంకటకృష్ణమూర్తి

### *సినిమా వెర్సెస్ దేవుడు!*

**కార్తీక పౌర్ణమి రోజు** ఓ కుర్రాడు శివాలయానికి నేతి ప్రమిదలతో వచ్చాడు. అతను వాటిని వెలిగిస్తూ ఉండగా అతని భక్తికి మెచ్చి అడిగాడు పూజారి.

"ఒక్కడివే వచ్చావా?"

"అవును.నేను సినిమాకి వెళ్దామనుకున్నాను. కానీ మా నాన్న ఇలా గుడికి వచ్చి దీపాలు వెలిగించమని చెప్పాడు.."

"ఓ..సినిమాకి వెళ్ళడం కన్నా శివాలయానికి వెళ్ళడం ఎందుకు మంచిదో చెప్పాడా మీ నాన్న?"

"లేదు.. సినిమా టిక్కెట్టుకి ఒక్కరికే డబ్బుందని సినిమాకెళ్ళిపోయాడు మా నాన్న!"

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**మూడు దేశాలకి** చెందిన ముగ్గురు ప్రోజెక్టు మేనేజర్లు వారివారి ఉద్యోగులతో ఓ పడవలో ప్రయాణిస్తున్నారు. వాళ్ళలో ఎవరి ఉద్యోగులు ధైర్యవంతులో తేల్చుకోడానికి ముగ్గురు మేనేజర్లూ సిద్ధమయ్యారు.
"ఈ నీళ్ళలో దూకి పడవ చుట్టూ ఈదుకుని రా " అంటూ ఓ ఉద్యోగికి ఆదేశాలిచ్చాడు అమెరికన్ మేనేజర్.
ఆ ఉద్యోగి సముద్రంలో దూకి పడవచుట్టూ రౌండ్ కొట్టి వచ్చాడు.
"పడవ చుట్టూ ఐదు రౌండ్లు కొట్టిరా"
అంటూ జపాన్ మేనేజర్ వాళ్ళ ఉద్యోగికి ఆర్డరేశాడు. అలాగే చేశాడా ఉద్యోగి.
"చూశారా..మావాళ్ళ ధైర్యం"అన్నాడాయన.
భారతీయ మేనేజర్ ఓ ఉద్యోగిని పిలిచి "ఆ నీళ్ళలో దూకి ఈతకొట్టవయ్యా.." అని ఆదేశించాడు.
"ఏం..నేనే ఎందుకు దూకాలి. మీరు దూకొచ్చుగా." అన్నడా ఉద్యోగి.
"చూశారా.. మా వాడి ధైర్యం" అన్నాడు మేనేజర్.

**సుహాస్ :** అహల్యా.. నా దగ్గర అస్సలు సిగ్గుపడక్క ర్లేదు. ఏదైనా సూటిగా చెప్పొచ్చు.
**అహల్య:** అయితే..ఇంక బయలు దేరండి.

**రమేష్:** నేను మిమ్మల్ని ఆనందంగా ఉంచగలననుకుంటున్నా.
**అనసూయ:** హమ్మయ్య! వెళ్ళిపోతున్నావా అయితే..

**"రవీ వద్దూ..ప్లీజ్..వద్దంటే!** ఈ పార్క్‌లో నువ్వు నన్ను ముద్దు పెట్టుకుంటే గట్టిగా అరుస్తా! జాగ్రత్త"
"నువ్వు అరిచినా ప్రయోజనం లేదు రమ్యా. ఈ చుట్టుపక్కల ఎవ్వరూ లేరు.."
"ఆ సంగతి నాకూ తెలుసు. కానీ ఫార్మాలిటీ అలా అనాలి కదా!"

**టీచర్:** ఎదుటి వారికి ఆసక్తి లేదని తెలిసినా ఇంకా ఇంకా చెబుతూనే ఉండేవారిని ఏమంటారు?
**బుడుగు:** టీచర్ అంటారు.

❀❀

"**చాలా రోజుల్నుంచి** చూస్తున్నా.. ఎందుకురా అలా రోజూ కోడికి వేడినీళ్ళు తాగిస్తున్నావ్?" కొడుకును అడిగాడు తండ్రి.
"అమ్మ గుడ్డు ఉడికించి ఇచ్చేప్పటికి ఆలస్యమైపోతోంది నాన్నా! అందుకే డైరెక్టుగా ఉడికిన గుడ్డును పెడుతుందని.." చెప్పాడు బుడుగు!

❀❀

"**హిప్నాటిస్టుని** చేసుకోవడం తప్పై పోయింది." బాధ పడుతూ చెప్పింది భార్గవి.
"ప్రేమించి మరీ చేసుకున్నావ్‌గా, ఏమైందే?" అడిగింది స్నేహితురాలు సుశీల.
"నన్ను హిప్నటైజ్ చేసి, నేను ఎక్కడెక్కడో దాచుకున్న డబ్బుల వివరాలన్నీ నాతో చెప్పించి ఖాళీ చేసేస్తున్నాడు.."
"నయం కదూ.. పక్కవీధి లోని పద్మావతి వాళ్ళాయన గురించి మీవారికి ఇంకా తెలిసినట్లు లేదు.."
"ఆయన ఏం చేస్తాడేం..?"
"వాళ్ళావిణ్ణి హిప్నటైజ్ చేసి, అంట్లు కూడా తోమిస్తున్నాడు.."

❀❀

**జంబులింగం** పార్కులో కూర్చున్నాడు. హఠాత్తుగా ఒక దొంగ అతడి చేతిలోని సెల్ ఫోన్ లాక్కుని పరుగెత్తాడు. ఆ దొంగని పట్టుకునే ప్రయత్నం కూడా చెయ్యకుండా "పోరా పిచ్చోడా..దాని ఛార్జర్ నా దగ్గరే ఉందిగా.." అన్నాడు జంబులింగం ముసిముసిగా నవ్వుతూ!

❀❀

**లెక్కల పరీక్ష** జరుగుతోంది. జంబులింగం మాటిమాటికీ లేచి ఒక డాన్స్ స్టెప్ వేసి మళ్ళీ కూర్చుని ఏదో రాసి, మళ్ళీ లేచి స్టెప్ వేస్తున్నాడు. ఇన్విజిలేటర్ వచ్చి "ఎందుకిలా.." అని అడిగాడు.
" ప్రతి స్టెప్పుకూ మార్కులుంటాయని ఇందులో ఇచ్చారు సార్.." ఆయాసంగా చెప్పాడు వెంగళప్ప.

❀❀

**న్యాయమూర్తి:** మీ భర్తను కత్తితో పొడిచి ఎందుకు చంపారు?

**నిందితురాలు:** అర్థరాత్రి పూట తుపాకీతో కాల్చితే ఆ శబ్దానికి పిల్లల నిద్ర పాడవుతుందని.

❀❀

**రవి:** నీ జీతంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టవా..అదెలా సాధ్యం?

**రాము:** ఎందుకంటే మా ఆవిడ నాకా అవకాశం ఇవ్వదు.

❀❀

**టీచర్:** బుడుగూ.. దుస్తులకు నిప్పంటుకుంటే ఏం చేస్తావ్?

**బుడుగు:** ఆ దుస్తులను వేసుకోను టీచర్!




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### ఇంద్రుడు-రాజకీయ నాయకుడూ!

**ఒకరోజు** దేవలోకంలోని ఇంద్రుడు ఇండియా నుంచి వచ్చిన అనేకమంది నాయకులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేశాడు.

"హరే రామ హరే కృష్ణ " వారి నాయకుడు, "భగవద్గీత పారాయణ సంఘం" వారి నాయకుడు, టి.టి.డికి చెందిన ఓ పుణ్యాత్ముడు..ఇలా అనేకమంది రాగానే లేచి నిలబడి ప్రతివారితో కరచాలనం చేసి "ఎలా వున్నారు?" అని ఇంద్రుడు చిరునవ్వుతో పలకరించ సాగాడు.

అయితే ఓ వ్యక్తి రాగానే అతనివంక చూసి తలపంకించి "వెళ్ళి మీ సీట్లో కూర్చోండి" అన్నాడంతే!

ఇది గమనించిన ఓ వ్యక్తి ఇంద్రుడ్ని ఆసక్తిగా అడిగాడు.

"ఇంద్రదేవా! ఎందుకని మీరు అందరు నాయకులకూ గౌరవం ఇచ్చి ఒక్క తెల్లపంచె వ్యక్తిపట్ల నిరాదరణగా ఉన్నారు? లేచి నిలబడి అతనితో కరచాలనం చేయలేదే?"

"వాడు రాజకీయనాయకుడు. లేచి నిలబడితే వాడు నా సీట్లో కూర్చుంటాడని!" జవాబు చెప్పాడు ఇంద్రుడు.!!

# చౌచౌ... పెరుకొచ్చిన నవ్వులు

**మొగుడుని** కట్టిపడెయ్యాలంటే రుచికరమైన వంటలు చేసిపెట్టడమే మార్గం అని కూతురితోపాటు వంటలక్కని కూడా పంపింది కాంతమ్మ.
నెలరోజుల తర్వాత ఏడుస్తూ ఇంటికొచ్చిన కూతుర్ని "ఏమైంది?" అని అడిగింది కాంతమ్మ.
"ఆయన వంటావిడతో కలిసి ఎటో వెళ్ళిపోయారమ్మా!" అని చతికిలబడింది.

❁❁

**రాత్రిపూట** నిద్రపట్టడం లేదనే సమస్యతో జంబులింగం డాక్టర్ వద్ద కెళ్ళాడు. ట్రీట్‌మెంట్‌కి నెలకి ఆరువేల రూపాయలు ఖర్చవుతుందని చెప్పాడు డాక్టర్.
"అబ్బో! అంత ఇచ్చుకోలేనండీ.." అన్నాడు జంబులింగం.
" అయితే నేను ఎదురు డబ్బులిస్తాను. నా హాస్పిటల్‌కి నైట్ వాచ్‌మేన్‌గా పనిచెయ్యి.." అనేసరికి ఉత్సాహంగా ఆ ఉద్యోగంలో చేరిపోయాడు జంబులింగం..!

❁❁

**ఓ రచయిత** ఒక ప్రఖ్యాత కవిగారి దగ్గరికి వెళ్ళి, తాను రాసిన పుస్తకం ఇచ్చి "దీనికి మీరు ముందు మాట రాయాలి" అని అడిగాడు.
ఆ పనిచెయ్యడం ఇష్టంలేని ఆ కవి -
" మీ అంత ప్రముఖుడి రచనకు పీఠిక రాసేటంతటి వాడినా నేను" అంటూ తప్పించుకోబోయాడు.
కాని ఆ రచయిత వదలక " మీరు అన్న ఆ ఒక్క ముక్కే రాసివ్వండి..మహా భాగ్యం" అంటూ దండం పెట్టాడు..!

❁❁

"**మనం చీమని** ఆదర్శంగా తీసుకోవాలి. చీమనుంచి మనం చాలా నేర్చుకోవాలి. చీమ చూశారా, పగల్లేదు, రాత్రి లేదు..ఎప్పుడు చూసినా ఎంతో కష్టపడి పని చేస్తూ తిరుగుతూనే ఉంటుంది. అలా ఉంటే ఏమవుతుందో తెలుసా?"

"ఏముందీ. ఎవడో ఒకడు దాన్ని తొక్కుకుంటూ వెళ్ళిపోతాడు..!"

❀❀

"**ఈల వేస్తూ** పనిచెయ్యొద్దని చెప్పానా లేదా?"

"చెప్పారు సార్..కానీ నేనేమీ పనిచెయ్యడం లేదు..ఈల వేస్తున్నానంతే!"

❀❀

"**సానుభూతికీ** రసానుభూతికీ తేడా ఏమిటో చెప్పవా?"

"ఏదో ప్రాసకోసం అడుగుతున్నావు కానీ సానుభూతి, రసానుభూతి ఇవన్నీ ఇప్పుడెందుకు..చెప్పూ?"

"అదంతా నాకు తెలీదు. తెలివైన వాడినంటావుగా..ఆ మాత్రం చెప్పలేవా?"

"ఆపదలో ఉన్న అమ్మాయిని రక్షించడం సానుభూతి అంటారు. రక్షించాం కదా అని అదే పనిగా అస్తమానం ఆవిడింటికెళ్ళి చూసిరావడన్ని రసానుభూతి అంటారు..అర్థం అయిందా?"

❀❀

"**టైమెంతా?**"

"పన్నెండు.."

"ఏంటీ.. పన్నెండేనా..ఇంకా ఎక్కువ అయిందేమో అనుకున్నానే.."

అంతకంటే ఎక్కువ అవదు సార్.."

"ఎందుకేంటి.."

"పన్నెండు తర్వాత వచ్చేది ఒకటే కద సార్!"

❀❀

**"ఆక్సిజన్ లేకుంటే** మనిషి జీవితమే లేదు..ఇలాంటి ముఖ్యమైన వాయువుని 1773లో కనిపెట్టారు..."
" మరి అంతకు ముందు ప్రజలు ఎలా బ్రతికేవారు టీచర్?"

❀❀

**హోటల్ బిల్లు** చెల్లించి దాదాపు బయటికి వచ్చేస్తూ అక్కడున్న పనివాడిని పిలిచి "12 వ ఫ్లోర్ లో రూమ్ బయట సూట్‌కేసు మరిచిపోయినట్లున్నాను. కొంచెం వెళ్ళి చూస్తావా? తొందరగా రావాలి..రైలుకి పదినిమిషాలే టైముంది...." అంటూ  కంగారుగా అడిగాడు కస్టమర్.
ఆరు నిమిషాల తర్వాత ఆ హోటల్ పనివాడు రొప్పుతూ వచ్చి " మీ సూట్ కేసు అక్కడే ఉంది సార్.."
అని చెప్పేసి వెళ్ళిపోయాడు.!
ఓ బస్టాపులో "ఏమోయ్.. ఇందాకట్నుంచి ఆ ముగ్గురు ఆడవాళ్ళు నీ వంక గుర్రుగా చూస్తున్నారు. ఏమైనా కారణం ఉందా?"
"ఓ...ఉంది.."
"ఏమిటది?"
"ఒకామెను ప్రేమించి వదిలేసానని
ఒకామె సఖ్యత కుదరక విడకులిచ్చానని..
మూడో ఆమె నమ్మి వచ్చినందుకు అన్యాయం చేశానని!!"

❀❀

**మిత్రుడి ఇంటికి వెళ్ళి** ఆ ఇంటి ముందు ఆడుకుంటున్న పిల్లల గుంపుని చూసి, తన మిత్రుడిని అడిగాడు ఓ వ్యక్తి
"నువ్వు ఇంటిని పిల్లలున్న దంపతులకు అద్దెకు ఇవ్వనన్నావుగా..ఎందుకు ఇచ్చావు?"
"కరెక్టే..కానీ నేను అద్దెకు ఇచ్చేప్పుడు ఆ దంపతులకు పిల్లలు లేరు.."

❀❀

**ఒకామె** తన భర్తను ఓ డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళింది. డాక్టర్ పరీక్షించి అన్నాడు
"మీ ఆయన ఓ ఆర్నెల్లపాటు ఈ మందులు వాడితే తప్ప మనిషిగా మారడు.."
"సారీ డాక్టర్! ఆవిడ అసలు నన్నెప్పుడూ మనిషిగా చూడలేదు.."




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### నా గురించే చెప్పాలి !

**హత్య కేసులో** ఇరుక్కున్న ముద్దాయి తరఫున లాయర్ వాదిస్తూ జడ్జికి చెబుతున్నాడు.

"యువర్ ఆనర్! ముద్దాయి గురించి నే చెప్పేది వినండి. ఇతను మంచివాడు. ఎన్నడూ భార్యమీద కాని తల్లిమీద కాని చెయ్యి చేసుకోలేదు. పిల్లలంటే ఎంతో దయగా ఉంటాడు. ఏది చేసినా నిజాయితీగా చేస్తాడు. వృద్ధాశ్రమానికి తోచింది చందాగా ఇస్తుంటాడు. ఇతను ఆదర్శవంతమైన పౌరుడిగా జీవిస్తున్నాడు.."

బోనులోని ముద్దాయి కళ్ళు ఉరుముతూ ఆ లాయర్ వంక చూసి అరిచాడు.

"ఏందయ్యోయ్ లాయరయ్యా! నా దగ్గర ఫీజు తీసుకుని నువ్వు ఇంకెవ్వరి గురించో జడ్జికి చెబుతున్నావేమిటి?"

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఏం పిన్నీ** వంటయ్యిందా?" పక్కింటావిడని పలకరించింది పార్వతి.
"లేదమ్మాయ్..నువ్వేమైనా వచ్చి చేసిపెడతావా?"

❀❀

**"నిన్న** ఈగల మందిచ్చావ్. అది ఇల్లంతా చల్లినా ఈగలు చావలేదేమిటి?"
"భలే వారే సార్ మీరు! ఆ మందు ఈగల నోట్లో పొయ్యాలి. అప్పుడే అవి చచ్చేది!"

❀❀

**"మీరు** పారిపోతున్న దొంగల్ని అంత తేలిగ్గా ఎలా పట్టుకున్నారు?" అడిగాడు ఓ పోలీస్‌ని మరో ఆఫీసర్.
"వెరీ సింపుల్.. సొమ్ముతో పారిపోతున్న దొంగకు వినపడేలా ఛీఛీ ఛీఛీ అన్నాను అంతే!"

❀❀

**"రాత్రి** సెకండ్ షోకి నీతో వచ్చిన అమ్మాయి చెల్లెలా?"
" అవును..నా భార్యకి!"

❀❀

**"ఛీ..ఛీ.** ఇలా దొంగతనం చేసే బదులు అడుక్కు తినొచ్చుగా!? "
"అలా అడుక్కోబట్టే ఈ ఖర్మ పట్టింది!"

❀❀

**ఒక కోర్టులో**
"నువ్వు హత్య జరిగిన ప్రదేశంలో ఎందుకున్నావు?"
"మరేమీ లేదుసార్.. నాకు హంతకుడికి మధ్య బద్ధ శత్రుత్వం ఉంది. ఈ హత్యకేసులో ఎట్టి పరిస్థితుల్లోనూ అతను శిక్షనుండి తప్పించుకోకుండా ఉండాలంటే తగిన సాక్ష్యాధారాలు ఉండలిగా! అందుకని!!" అన్నాడు సాక్షి నింపాదిగా.

❀❀

"**మా అమ్మాయి** పెళ్ళికి అందిన చోటల్లా అప్పుచేశానోయ్!"
"ఊఁ.. తర్వాత?" అడిగాడు జంబులింగం.
"ఏముంది ఆ అందనిచోటల్లా తిరిగి ప్రయత్నించి అప్పుచేసి అందినచోట అప్పున్న వాళ్ళకి తీర్చేశా!!"

❀❀

"**మా ఇంటికొస్తావా,** నాకో కొత్త తమ్ముడు పుట్టాడు చూద్దువుగాని.." అడిగింది సీగాన పెసూనాంబ.
"ఫస్ట్ నువ్వే మా యింటికిరా.. నాకో కొత్త అమ్మ పుట్టింది" బదులిచ్చాడు బుడుగు!

❀❀

"**ఆ రోజు** అలా ఎందుకేడ్చానో తెలీదు గానీ తల్చుకుంటే ఇప్పటికీ భలే సిగేస్తుంటుంది!" సీగాన పెసూనాంబ చెప్పింది.
"ఎప్పుడూ..!?" అడిగాడు బుడుగు!
"అదే నేను పుట్టినప్పుడు.."

❀❀

**ఆంగ్ల భాష** నేర్పే కోచింగ్ సెంటర్ దగ్గర బోర్డు ఇలా వ్రాసి ఉంది.
"ఇఫ్ యు ఆర్ వీక్ ఇన్ ఇంగ్లీష్ వియ్ విల్ ఇంప్రూవ్ యువర్ వీక్నెస్!"

❀❀

**"నమస్తే డాక్టర్..** క్రిందటి సంవత్సరం నాకు న్యుమోనియా వచ్చినప్పుడు వైద్యం కోసం మీ దగ్గరికి వచ్చాను. తడికి, తేమకి దూరంగా ఉండమన్నారు..."
"అవునవును గుర్తొచ్చింది. ఇప్పుడు ఆరోగ్యంగానే ఉన్నట్టున్నారు. ఏమిటి సమస్య?"
"స్నానం చేయటం ఎప్పుడు మొదలు పెట్టొచ్చో కనుక్కుందామని!!"

❀❀

**"భారతదేశం** ఎందుకు ముందుకు పోలేకపోతోందో చెప్పరా బుడుగూ.."
"హిమాలయాలు అడ్డంగా ఉన్నాయి కదా టీచర్!?" బుడుగు ఠక్కున చెప్పాడు.

❀❀

**"చూడమ్మా** ..బయట నిచ్చెన పడిపోయిన చప్పుడయింది.." వంటింట్లోంచి అరిచింది బుడుగు వాళ్ళమ్మ.
"అవునమ్మా.." బుడుగు బదులిచ్చాడు.
"మీ నాన్నగానీ పడలేదు కదా!?" మళ్ళీ కంగారుగా అడిగింది తల్లి.
"లేదమ్మా..ఇంకా గోడమీదే వేళ్ళాడుతున్నారు.."

❀❀

**ఇద్దరు** చిన్న పిల్లలు జైలుకెళ్ళిన వాళ్ళ నాన్నల గురించి ఇలా గొప్పలు చెప్పుకుంటున్నారు.
"నీకు పసిఫిక్ మహాసముద్రం తెలుసు కదూ.. అంత పెద్ద సముద్రం పట్టేలా భూమిమీద గుంట తవ్వింది ఎవరనుకున్నావ్..మా నాన్నే!" చెప్పాడు మొదటి కుర్రాడు.
రెండో కుర్రాడు ఓ క్షణం ఆగి "డెడ్ సీ గురించి నువ్వెప్పుడైనా విన్నావా? దాన్ని చంపింది ఎవరనుకున్నావ్? మా నాన్నే!!" అన్నాడు గర్వంగా!

❀❀

**"నువ్వు సబ్బుతో** మొహం కడుక్కోలేదని మీ అమ్మకు తెలిసిందంటావా?" సీగాన పెసూనాంబ అడిగింది.
"సబ్బుని తెడి చేయటం మర్చిపోయాను కదా మరి..!"




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# ఐ అబ్జెక్ట్ !

**మరణశిక్ష** పడ్డ ఓ నేరస్థుడు తన లాయర్ మీద గట్టిగా అరిచాడు.

"నీ అంత చెత్త లాయర్‌ని పెట్టుకున్న వెధవని నేను. నువ్వు సరైన టైమ్‌లో అభ్యంతరం చెప్పకుండా మిగిలిన సమయాల్లో అభ్యంతరాలు చెప్పావు. నేనంతా వింటూనే ఉన్నాను.."

"నువ్వేమంటున్నావో నాకు సరిగ్గా అర్థం కాలేదు.." చెప్పాడా లాయర్.

"అయితే విను - జడ్జి మాట్లాడినప్పుడు 'ఐ అబ్జెక్ట్' అన్నావు. గవర్నమెంట్ లాయర్‌తో మాట్లాడినప్పుడు 'ఐ అబ్జెక్ట్' అన్నావు. సాక్షులు మాట్లాడినప్పుడు 'ఐ అబ్జెక్ట్' అన్నావు. కాని జడ్జి నాకు మరణశిక్ష వేశాక 'ఐ అబ్జెక్ట్' అనకుండా నోరు మూసుకుని కూర్చుంటావే, నువ్వు అభ్యంతరం చెప్పాల్సిన సమయం అదే" అరిచాడు క్లయింట్.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**జంబులింగం** భార్యతో సినిమాకి వెళ్ళాడు. ఆవిడ కూర్చున్న సీటుపై తలపెట్టి నిద్రపోతున్నాడు, వెనుక సీట్లోని వ్యక్తి.

జంబులింగం అతన్ని లేపి "అయ్యా! నా భార్య కూర్చున్న సీటుమీద మీరు.." అని చెప్పబోతుండగా అతను "నాకు తెలుసులేవయ్యా బాబు! కాళ్ళు పెడితే బావుండదని తలబెట్టి నిద్రబోతున్నాను.." అంటూ గొణిగాడు.

❀❀

**"మొన్నటి దాకా** 'పప్పా' అనే దానివి. నిన్నటి నుంచి 'డాడీ' అని అంటున్నావేమిటి?" అడిగాడు తండ్రి.

"పప్పా అంటే లిప్‌స్టిక్ పోతున్నది డాడీ.." చెప్పింది కూతురు.

❀❀

**"అమ్మా!** అన్నయ్య లాంగ్ జంప్‌లో స్కూల్ రికార్డు బద్దలు కొట్టాడే!" యింటికి వస్తూనే తల్లితో సంతోషంతో చెప్పింది కూతురు

"అల్లరి వెధవ! స్కూల్లో అన్నీ బద్దలు కొడుతున్నడన్నమాట..ఇంటికి రానీ వాడిపని చెబుతా" కోపంగా అంది తల్లి.

❀❀

**"ఏమండోయ్..ఇది విన్నారా?** ఓ స్వామీజీ ఆకలికి తట్టుకోలేక పచ్చగడ్డి తిన్నాడట. వింతగా లేదూ?" అడిగింది జంబులింగం భార్య.

"అందులో వింతేముంది? రోజూ నేను నీ వంటని తినట్లేదూ!?" అన్నాడు జంబులింగం.

❀❀

**"నాకు బాగా** జలుబు చేసినప్పుడల్లా ఓ విస్కీ బాటిల్ కొనుక్కుని ఇంటికి వెళ్తాను. గంటలో మాయమై పోతుంది.."

"ఏమిటి..జలుబేనా?"

"కాదు..విస్కీ.."

❀❀

**"పెళ్ళెందుకు** చేసుకున్నావ్?"

"జీవితం కోసం"

"మరి విడాకులెందుకు కావాలంటున్నావ్?"

"బ్రతకటం కోసం.."

❀❀

**"అమ్మా..** నన్ను నీ కడుపులో ఎవరు తెచ్చి పడేశారు?"

"ఆ..దేవుడు బాబూ"

"మరి నిన్ను"

"ఆ దేవుడే బాబూ.."

"మరి అమ్మమ్మని.."

"ఆ దేవుడే బాబూ.."

"ఎంతపని జరిగిపోయిందమ్మా!?"

"అదేంటి బాబూ..అలా బాధ పడుతున్నావు?"

"బాధ పడక ఏం చెయ్యమంటావమ్మా!? మనింట్లో మూడు తరాలుగా సహజపుట్టుకలు లేకుండ పోతుంటే!"

❀❀

**"నువ్వు** కుక్కనైతే కొనగలవు కానీ, నీ పట్ల దానికి విశ్వాసం ఉండేలా చేసుకోగలవా?" అన్నాడు భర్త డాగ్ షోలో కనబడిన ఓ కుక్కపిల్లని కొనుక్కొచ్చిన భార్యతో.

"భలేవారే పెళ్ళయిన కొత్తలో మీరు మాత్రం మాట వినేవారా..ఏంటి? నెమ్మదిగా దారికి తేలేదూ...ఇదీ అంతే.." అందా ఇల్లాలు, కుక్కపిల్లని దువ్వుతూ.

❀❀

**"అన్నట్టు** ఆ ప్రకాశ్‌ని పెళ్ళి చేసుకోను అన్నావట ఎందుకని?"

"అతనొట్టి పిరికివాడు. అతనితో జీవితంలో సుఖపడలేం.."

"నిన్ను కట్టుకోడానికి సిద్ధపడినవాడు పిరికివాడెలా అవుతాడు. భలేదానివే..!?"

❀❀

**కొత్తగా** ఉద్యోగంలో చేరిన గుమాస్తా " ఈ లెటర్ ఏం చెయ్యాలండీ?" అని అడిగాడు మేనేజర్ని.

"పెండింగ్ పెట్టు" అన్నాడు మేనేజర్.

ఇంకో ఫైలు తీసి "ఇదేం చెయ్యాలి?" అన్నాడు.

"పెండింగ్ పెట్టు "అన్నాడు మళ్ళీ.

ఆ తరువాత ఇన్ని కాగితాలు తెచ్చి "ఇవ్వన్నీ పెండింగ్ పెట్టు " అన్నాడు మేనేజర్.

గుమాస్తాకి సహనం నశించింది. "నేను కూడా మనిషినే నండి. ఇన్ని ఇచ్చి పెండింగ్ పెట్టమంటే ఒక్కసారిగా నావల్ల అవుతుందా. ఇవ్వన్నీ ఒక్కరోజులో పెండింగ్ పెట్టడానికి నాకేమీ నాలుగు చేతుల్లేవు.. రోజుకి కొన్ని పెండింగ్ పెడతానంతే" అని చిరుబురులాడుతూ కాయితాలన్నీ డెస్క్ మీద విసిరి కొట్టాడు.

❀❀

**ఓ సినిమా** షూటింగ్ జరుగుతోంది. ఆ చిత్రదర్శకుడి చేతిలో చిన్నచిన్న పొట్లాలు ఉండటం చూసి "డైరెక్టర్‌గారూ.. ! పొట్లాలేమిటి" అనిఅడిగాడు నిర్మాత.

"మీరే కద్సార్. మన చిత్రంలో అన్ని మసాలాలు ఉండాలన్నారు. అందుకనే ఆంధ్రా..తమిళనాడు..కర్ణాటక..గుజరాత్ రాష్ట్రాల నుండి మసాలాలు తెప్పించాను.." అని బదులిచ్చాడు గర్వంగా ఆ డైరెక్టర్.

❀❀

**"మీ ప్రేమ వివాహానికి** నా బొందిలో ప్రాణం ఉన్నంత వరకు అంగీకరించను గాక అంగీకరించను" అన్నాడు ఓ తండ్రి కొడుకుతో.

"ఒకే డాడీ..అలానే మీరో చిన్న విషయం చెబుతారా?"

"ఏమిటది?"

"మీ బొందిలో ప్రాణం ఎంతవరకు ఉంటుందో కొంచెం ముందుగా తెలిస్తే ఆ ప్రకారం ప్లాన్ చేసుకుంటాం.."




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# తప్పిపోయిన భార్య !

**తన భార్య** తప్పిపోయిన సంగతి రిపోర్ట్ చేయడానికి ఒకాయన పోలీస్ స్టేషన్‌కి వెళ్ళాడు.

"ఆవిడ ఎత్తెంత?" అడిగాడు రిపోర్ట్ రాసుకుంటున్న కానిస్టేబుల్.

"సుమారుగా ఇంత.." చెయ్యెత్తి చెప్పాడతను.

"బరువు?"

"సగటు బరువే!"

"ఏం దుస్తులు వేసుకుంది?"

"చీరో లేదా పంజాబీ డ్రెస్సో..ఈ రెంటిలో ఒకటి"

"వెంట ఏదైనా తీసుకెళ్ళిందా?"

"అవును.. మా పెంపుడు కుక్కతో వెళ్ళింది"

"ఎలాంటి కుక్క అది?"

"జెర్మన్ షెఫర్డ్. దాన్నే మనం ఆల్సేషియన్ కుక్క అంటాం. నల్లరంగు, మెడదగ్గర తెల్లరంగు, 42 కిలోల బరువు, రెండున్నర అడుగుల ఎత్తు, మెళ్ళో బ్రౌన్ రంగు తోలుపట్టి. 'క్యాటీ' అని పేరుకి బదులిస్తుంది.."

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**ముగ్గురు** దేశభక్తులైన విద్యార్థులు మాట్లాడుకుంటున్నారు.
"నేనెప్పుడూ ఫారిన్ వస్తువులు వాడను" చెప్పాడు ఒకతను.
"నేనెప్పుడూ ఫారిన్ సినిమాలు చూడను" చెప్పాడు రెండోవాడు.
"నేను ఎన్నడూ ఇంగ్లీష్ పరీక్ష పాసవలేదు" మూడోవాడు చెప్పాడు.

❀❀

"**పళ్ళ డాక్టర్** అంటున్నారు..మీ నోట్లో ఒక్క పన్ను కూడా లేదేమిటి సార్?" అడిగాడో పేషెంట్.
"నా దగ్గరకి వచ్చే పేషెంట్ దగ్గర పన్ను పీకితే నొప్పి పెట్టదు - అంటూ డిమానిస్ట్రేషన్ చేసేసరికి అలా తయారయ్యింది." బోసినోటితో చెప్పాడు డాక్టర్.

❀❀

"**వజ్రపు ముక్కుపుడక** చేయించి తీరాలంటున్నారు. అమ్మాయేమో అస్సలు ముక్కు కుట్టించుకోనంటున్నది. ఏం చెయ్యమంటారు?" వియ్యపురాలితో మొరపెట్టుకుంది పెళ్ళికూతురి తల్లి.
"అయితే ఏం.. మా అబ్బాయి నా మాటని కాదనడు. వాడిని ముక్కు కుట్టించుకోమంటాను.." అంది వియ్యపురాలు.

❀❀

**సూర్యాకాంతం** రోడ్డు మీద వెళుతున్న కుర్రాడు ఒకతన్ని పిలిచింది.
"పాత సామానులు కిలో రెండు రూపాయలకి కొంటాం!" అన్నాడతను.
"డబ్బు వెంటనే ఇవ్వాలి..వంద కిలోలుంటుంది.." అంది సూర్యాకాంతం.
"అలాగే ఇస్తానమ్మా.." అన్నాడా కుర్రాడు.
వెంటనే పడక్కుర్చీలో కూర్చున్న భర్తని చూపించింది సూర్యాకాంతం.

❀❀

**" నిన్నటి దాకా** నల్లగా ఉండే మీ ఆయన ఒక్కసారిగా ఎలా తెల్లబడ్డారు?"
"నిన్నటి దాకా బొగ్గులకొట్లో పనిచేశారు. ఇవాల్టి నుంచి పిండిమరలో పనిచేస్తున్నారు..."

**"పెళ్ళి** ఒక లాటరీ లాంటిది.."
"ఏం కాదు.."
"ఎలా చెప్పగలవు?"
"లాటరీలో కనీసం ఒక్కసారయినా అదృష్టం కలిసొస్తుంది."

**"మీ జీవితంలో** మరచిపోలేని సంఘటన ఒకటి చెప్పండి.." సినీనటిని అడిగాడు విలేకరి.
"ఆలోచించి జ్ఞాపకం తెచ్చుకుని చెబుతాను.."

**"క్రిందటి పంక్తిలోనే** భోజనం చేశారు కదండీ..మళ్ళీ ఈ పంక్తిలో భోజనానికి కూర్చున్నారేమిటి?"
"నీకు జ్ఞాపకశక్తి ఎక్కువే! నీకెలా జ్ఞాపకశక్తి ఎక్కువుందో నాకలాగే జీర్ణశక్తి ఎక్కువవుంది. మారుమాట్లాడకుండా వడ్డించు.."

**"మీకొచ్చిన జబ్బుకి** తీపి, పులుపు, కారం తినడం రెండేళ్ళపాటు మానెయ్యండి.." సలహా ఇచ్చాడు డాక్టర్.
"ఆ తరువాత వాటిని తినొచ్చా?" అడిగాడు వంశీ..
"బతికుంటే తినొచ్చు.." చెప్పి నాలుక కరుచుకున్నాడు డాక్టర్.

**"పక్కదేశపు రాజు** మనదేశం మీద దండయాత్ర చేసి మహారాణి గారిని ఎత్తుకుపోయారు.."ఆతృతగా చెప్పాడు మంత్రి.

"అలాంటి రాజుకి ఎలా కృతజ్ఞత తెలియచేయాలో తెలీడం లేదు.."

❀❀

**"నీ మెడలోని** మంగళసూత్రం ఏది?"

"మీరు పదికాలాలపాటు చల్లగా ఉండాలని దానిని ఫ్రిజ్‌లో పెట్టానండి.." భార్యామణి సమాధానం.

❀❀

**"వెధవా!** స్కూల్ ఎగ్గొట్టి సినిమాకి వెళ్తున్నావట గదా!?" కోప్పడ్డాడు తండ్రి.

"నేనెక్కడికి వెళ్ళాను నాన్నా!? అసలు రెండు రోజులనుంచి నీ జేబులో డబ్బులే ఉండడం లేదు కదా!?"

❀❀




# నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### వింతపాలెం!

**కారులో** తిరుపతి వెళ్తున్న ఒకతను దారిలో ఓ చిన్నపల్లెలో ఆగాడు.

" ఈ వూరు పేరేమిటి?" అడిగాడా కారు యజమాని ఒకర్ని.

"వింతపాలెం.." జవాబు చెప్పాడా వూరతను. అతని గొంతు అచ్చం ఆడగొంతులా వుంది.

"వింతపాలెం? పేరు తమాషాగా వుందే? ఈ వూరికా పేరెలా వచ్చింది?" ఆసక్తిగా ప్రశ్నించాడా కారు యజమాని.

"నాకు తెలీదు మా ఆవిడకి తెలుసేమో కనుక్కుంటానుండండి" అని తన ఇంట్లోకి వినపడేలా ఇలా అరిచాడు అతను.

"ఇదిగో! నిన్నే. మన వూరికి ఆ పేరెలా వచ్చింది?"

"నాకు తెలీదండీ.." లోపలనుంచి ఓ మగగొంతు జవాబు చెప్పింది.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**జంబులింగం** భార్యతో కలిసి 'సతీసావిత్రి' సినిమా చూసి ఇంటికి తిరిగి వెళుతున్నాడు.

భార్య అడిగింది "ఏమండీ.. సతీసావిత్రి సినిమా పై మీ అభిప్రాయం?"

"భార్య బారినుంచి భర్తని యముడు కూడా రక్షించలేడు!" జంబులింగం సమాధానం చెప్పాడు.

❀❀

**"ఏరా** జంబులింగం..మొన్న గాంధీ జయంతి నుంచి మందు మానేస్తానన్నావు కదా. మానేశావా?"

"లేదురా..."

"ఏం? ఎందుకని?"

"ఆ రోజునుంచి బాటిల్‌కి పదిరూపాయలు ధర తగ్గించారు. నష్టపోవడం ఎందుకని మందు కంటిన్యూ చేస్తున్నాను..!"

❀❀

**జంబులింగం** కొడుకుతో.."ఏరా.. అన్ని రకాల ఆకు కూరలూ తినమని మీస్కూల్లో చెప్పారా , లేదా?"

"చెప్పారు.."

"ఐతే నోరు మూసుకుని తిను.."

"నోరు మూసుకుని తినడం ఎలాగో చెప్పలేదు..!!"

❀❀

**"రేడియో** నాటకాలు గొప్పవా, స్టేజి నాటకాలు గొప్పవా?"

"అనుమానమేముంది..రేడియో నాటకాలే!"

"ఎలా చెప్పగలిగావ్?"

"రేడియో నాటకం నచ్చకపోతే వెంటనే ఆపేసుకునే సౌకర్యం ఉంది కదా!"

❀❀

**"మీరు** వారంలో ఏరోజు ఎక్కువ మందు కొడతారు?"

"ఏమీ తోచనప్పుడు.."
"అంతేనా..ఇంకా రోజా పుచ్చుకుంటారేమో అనుకుంటున్నా.."
"మరే మందు ఎక్కువ పుచ్చుకోక పోతే ఏ రోజా నాకు తోచదు.."

❀❀

"**నేను** వెల్ఫేర్ బార్కే ఎక్కువగా వెళ్ళి తాగుతుంటాను.."
"ఎందుకని?"
"వాళ్ళ దగ్గర హోమ్ డెలివరీ సౌకర్యం ఉంది.."
"అంటే..?"
"మనం మందు ఎక్కువై పడిపోతే వాళ్ళే క్షేమంగా ఇంటికి చేరుస్తారు.."

❀❀

"**జీవితంలో** రెండు పూటలు మాత్రమే మా ఆవిడ నామీద పెత్తనం చెలాయిస్తుంది.."
"ఏ రెండు పూటలు?"
"పగటిపూట, రాత్రి పూట..!"

❀❀

"**కొంచెం** రెమ్యునరేషన్ తగ్గించండి మేడమ్.." సినీతారని అభ్యర్థించాడు కొత్త నిర్మాత.
"రెమ్యునరేషన్ తగ్గించడానికి వీలుకాదండి...కావాలంటే న వయసు తగ్గిస్తాను. చెప్పండి.. వయసు ఎంత తగ్గించమంటారో..!"

❀❀

"**మీరు** చెప్పినట్లు ఇందాక సంతాపసభలో నిల్చుని రెండు నిమిషాలు మౌనం ప్రకటించాను. అంతలోనే నా బ్యాగ్ ఎవరో కొట్టేశారు.."
"నేను మౌనం పాటించమన్నానే కానీ కళ్ళుమూసుకోమని చెప్పానా?"

❀❀

"**ప్రియా** ..భార్యా భర్తల బంధం ఏడేడు జన్మలదంటారు కదా..ఎందుకని?"
"అప్పటికైనా ఒకరినొకరు అర్థం చేసుకోగలరని!"

❀❀

**ఒకావిడకి** పెళ్ళిళ్ళకి వెళ్ళడం అంటే మహా సరదా..భర్తని ఆఫీసుకి వెళ్ళనిచ్చి ఊళ్ళో ఎవరి పెళ్ళి ఐనా సరే, తన మూడేళ్ళ కొడుకుని వెంటేసుకుని వెళ్ళిపోయేది. అలా ఓ వంద పెళ్ళిళ్ళు చూసేసరికి ఆ కుర్రాడికి అనుమానం వచ్చేసింది. ఇంక ఉండబట్టలేక అడిగేశాడు.

"అమ్మా! నేను పెద్దయ్యే సరికి ఒక్క పెళ్ళికూతురైనా మిగులుతుందంటావా?"

❀❀

**"మీ అత్తగారు** అదే పనిగా అద్దం చూసుకుంటుందేమిటి?"

"ఆవిడకి మతి మరుపు ఎక్కువలే. 'ఈ మొహాన్ని ఎక్కడో చూసినట్లుందే' అని అద్దం చూసినప్పుడల్లా ఆలోచిస్తూ ఉండిపోతుంది..!"

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### అమ్మాయా–ఆకర్షణ

**ఓ తల్లికి** వయసు వచ్చిన తన కూతురు వెంట ఏ మగాడూ పడటం లేదని దిగులు. ఎందుకంటే ఆ అమ్మాయి అనాకారి. ఓసారి వాళ్ళిద్దరూ కలిసి ఓ పెళ్ళికి వెళ్ళారు.

అక్కడ తన కూతురు ఆ పెళ్ళిలో ఎక్కడికి వెళితే అక్కడ, ఆమె వెనకే ఒకతను తిరగడం గమనించిందా తల్లి. తన కూతుర్ని పిలిచి అడిగింది ఆనందంగా.

"అతనెందుకు నీ వెంట తిరుగుతున్నాడు? ఇందకట్నుంచి నువ్వతనితో ఏం మాట్లాడుతున్నావు? నువ్వు నచ్చావుటా?"

"కాదు మమ్మీ! అతనికి నేనో డిటెక్టివ్ సీరియల్ కథ చెబుతున్నాను" నవ్వుతూ జవాబిచ్చిందా కూతురు.

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఎవర్నువ్..?"** తలుపుతట్టిన ఓ మెకానిక్‌ని అడిగింది సూర్యాకాంతమ్మ.

" మీ ఇంట్లో ఉన్న సంగీత వాయిద్యాలు శృతి సరిచేయడానికి వచ్చాను.."

"ఎవరు చెప్పారు నీకు మా ఇంట్లో వాయిద్యాలు శృతిలో లేవనీ?"

"మీ పక్కింటి వాళ్ళండీ.."

❀❀

**"ఒక నల్లపిల్లి** విడవకుండా వెంబడించిందనుకో..నిజంగా అది అదృష్టమా, దురదృష్టమా?" అడిగాడు జంబులింగం.

"అది వెంబడించింది మనిషినా ఎలుకనా అనే దాని పట్టి ఆధారపడి ఉంటుంది" చెప్పాడు మిత్రుడు.

❀❀

**"ఇది చాలా** మంచి పోలసీ బామ్మగారూ..ఈ పోలసీలో విరిగిపోయిన చేతులకి, కాళ్ళకి వేలాది రూపాయలిస్తాం.." చెప్పాడు బీమా ఏజెంట్.

"ఇస్తారు సరే ఆ విరిగిపోయిన వాటినన్నింటిని మీరేం చేసుకుంటారయ్యా?" అడిగింది ఆండాళ్ళమ్మ అర్థంకాక.

❀❀

**" నువ్వీ రోజు** మా యింటికి భోజనానికి రావాలోయ్.."

"ఎందుకురా?"

"మా ఆవిడకి పొట్లకాయ, కోడిగుడ్లు కలిపి వండిన కూర తింటే చస్తారో లేదో చూడాలని ఉందట!"

❀❀

**"ఒరేయ్..** తమ్ముడెందుకు ఏడుస్తున్నాడో చూడమ్మా.."

"వాడికి నా బిస్కెట్ యివ్వలేదని.."

"మరి వాడి బిస్కెట్ ఏం చేశాడు? వాడికి ఎప్పుడు ఏడవాలో తెలీటం లేదే?"

"నేనూ అదే అనుకుంటున్నానమ్మా. నేను వాడి బిస్కెట్ తింటున్నపుడు కూడా ఇలాగే ఏడ్చాడు.."

❀❀

**"ప్రపంచంలో** అన్ని భాషల్ని ఒక్కసారి చెప్పగానే తిరిగి యధాతథంగా అప్పజెప్పగలిగేది ఏమిటో తెలుసా?"

"ప్రతిధ్వని..!"

❀❀

**"పౌరాణికం** సినిమాలకి 'ఎ' సర్టిఫికెట్ రావడం ఏమిటండీ...?"

"ద్రౌపది వస్త్రాపహరణం సీను కొంచెం నేచురల్ గా తీశాంలెండి.."

❀❀

**"లే..లే..**లేచి తొందరగా తెములు లేకపోతే స్కూలుకి ఆలస్యం అయిపోతుంది.." తల్లి కొడుకుని నిద్రలేపుతోంది.

"నేను వెళ్ళను.." కొడుకు మళ్ళీ ముసుగు పెట్టాడు.

"వెళ్ళి తీరాలి..లేకపోతే ఎలా?"

"నేనంటే ఎవరికీ ఇష్టం లేదు. అంతా నన్ను తిడుతున్నారు. మరి అలాంటప్పుడు నేను ఆ స్కూలుకి ఎందుకు వెళ్ళాలి?" కొడుకు గునిశాడు.

"ఎందుకు వెళ్ళాలంటే..నీకు 42 ఏళ్ళు కాబట్టి. పైగా ఆ స్కూలుకి నువ్వే హెడ్మాస్టరువి కాబట్టి " తల్లి తాపీగా సమాధానమిచ్చింది.

❀❀

"**ప్రపంచం** మొత్తంలో నా అంత అందగత్తె లేదంటారు మా వారు.."

"కళ్ళజోడు మార్పించుకోమని చెప్పలేకపోయావా?"

సీత అనే అమ్మాయిని రేప్ చేశాడన్న నేరం మీద ఈ అబ్బాయిని బోనులో నిలబెట్టారు. కోర్టులో విచారణ జరుగుతోంది.

"సీత అనే అమ్మాయిని రేప్ చేశావా లేదా?"

"లేదండీ.."

"ఆ విషయం ఇంతమంది ముందు గీతని ముట్టుకుని చెప్పగలవా?" అడిగాడు క్లర్కు తీసుకొస్తున్న భగవద్గీతని తీసుకొస్తూ.

"సరేలెండి..ఎవరూ చూడాకుండా సీతను ముట్టుకున్నందుకే అంత గొడవ పెడుతున్నారు. ఇప్పుడు ఇంతమంది ముందు గీతని ముట్టుకుంటే ఇంకేమన్నా ఉందా? మరో కేసు పెడతారు. నేనంత ఎర్రోణ్ణేం కాదు. ఇంకో మాటేమైనా చెప్పండి. "

**ఉల్లిపాయలు** తింటే బరువు తగ్గుతారని ఈ మధ్య ఎక్కడో చదివాను. అందుకే ఉదయాన్నే టిఫెన్ తోను, మధ్యాహ్నం భోజనం తోను, రాత్రి భోజనంతోనూ ఎక్కువ ఉల్లిపాయలు తీసుకుంటున్నాను.."

'ఏవన్నా తగ్గావా మరి?"

"....నాద్దరకొచ్చి మాట్లాడేవాళ్ళు మాత్రం తగ్గారు.."

" **మా మమ్మీ** జ్ఞాపకశక్తి మరీ దారుణం రా..." బంటి బబ్లూతో చెప్పాడు.

"అన్నీ మర్చిపోతుండ ఏమిటి?' అడిగాడు బబ్లూ.

"లేదురా..అన్నీ గుర్తు పెట్టుకుంటుంది.."




## నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### ఇరుగు - పొరుగు

**ఒకప్పుడు** ఇరుగు పొరుగుగా జీవించిన ఇద్దరు ఆడవాళ్ళు చాన్నాళ్ళ తర్వాత మార్కెట్లో కలుసుకున్నారు

"మేం ఇప్పుడు శ్రీనగర్ కాలనీలో ఉంటున్నాం. చక్కటి ఇరుగు పొరుగు."చెప్పింది మొదటావిడ ఉత్సాహంగా.

"మా ఇరుగూ పొరుగూ కూడా చాలా మంచివాళ్ళు దొరికారు" చెప్పింది రెండో ఆవిడ వెంటనే.

"అయితే మీరు గాంధీనగర్ నుంచి మారారా?"

"లేదు.. ఇంకా మీరు ఖాళీ చేసిన పక్కింట్లోనే వుంటున్నాం" గడుసుగా చెప్పింది రెండో ఆవిడ.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**" మీ ఆయన** పుస్తకాల పురుగట కదా!"

"అంట సీన్ లేదులెండి.. ఆయన జస్ట్ మామూలు పురుగే..!"

**"ఏమోయ్..సర్వర్..** ఇది టీయా? పాచి కడిగిన నీళ్ళలా ఉంది." జంబులింగం అడిగాడు.

"పొండి సార్.. పాచి కడిగిన నీళ్ళు అచ్చు ఇలానే ఉంటాయని మీకెలా తెలుసు?" సర్వర్ నవ్వుతూ అడిగాడు.

**"ఏంటయ్యా బేరర్..** ఈ టేబిల్ ఇలా వూగిపోతోంది?"

"ఇందాక ఎవరో కస్టమర్ ఇక్కడ కూర్చొని మందు కొడుతుంటే కొంచెం ఒలికినట్టుంది సార్.."

**"బొమ్మ** వెయ్యమంటే నా మొహం కేసి చూస్తావేం?"

"కోతి బొమ్మ వెయ్యమన్నారు కద సార్! కొంచెం రిఫరెన్స్ కోసం..అంతే.."

**"గట్టిగా** శ్వాస పీలిస్తే సూక్ష్మజీవులు చచ్చిపోతాయటగా...?"

"కరెక్టే..కాని గట్టిగా వాటిచేత శ్వాస పీల్చేలా చేయడం ఎలా సాధ్యం..!?"

"**భయం** అన్న పదానికి అర్థమే నాకు తెలియదురా.." గొప్పగా చెప్పాడు సుబ్బారావ్.

"అయ్యో అలానా..? పోనీ ఏదేనా డిక్షనరీ తీసి చూళ్ళేక పోయావా?" వేళాకోళంగా అన్నాడు అప్పారావ్.

❀❀

**ఓ తాగుబోతు** పోలీసు దగ్గరకెళ్ళి

"నేను అక్కడున్నానో కొంచెం చెప్తారా?" అని డిగాడు.

"ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ దగ్గర ఉన్నావయ్యా"

"క్రాస్‌రోడ్స్ అంటే సెంటర్‌కి ఏ పక్క? తూర్పా? పడమరా? ఉత్తరమా? దక్షిణమా?"

"అవన్నీ నాకు తెలీవు కానీ ఓ వైపు సుదర్శన్, దేవి, ఓడియన్ థియేటర్లు ఉన్నాయి. ఇంకో వైపు సప్తగిరి థియేటర్ మరో వైపు సంధ్య థియేటర్ ఉంది. కరెక్ట్‌గా అక్కడ వున్నావయ్యా.."

"ఇన్ని వివరాలు చెప్పినవాళ్ళు..అసలు ఇది ఏ వూరో ఎందుకు చెప్పరు సార్..!?" మళ్ళీ అడిగాడు తాగుబోతు.

❀❀

"**మీ ఆయన** ఆడపిల్లల వెంట పడుతున్నాడట.." ఆండాళమ్మ అంది సూర్యాకాంతమ్మతో.

"ఏం ఫరవాలేదు.. కుక్కలు కార్ల వెంట పరుగెత్తినంత మాత్రాన కారుని నడపలేవుగా..!" తాపీగా చెప్పింది సూర్యాకాంతమ్మ.

❀❀

"ఆఫీసుకి లేటుగా ఎందుకు వచ్చావ్?"

"ప్రొద్దుటే నా పెళ్ళి అయ్యిందండీ.."

" సర్లే...ఇంకెప్పుడూ అలాంటి పని చెయ్యకు.."

"అలాంటి పనంటే లేట్‌గా రావడమా? పెళ్ళి చేసుకోవడమా సార్?"

❀❀

**"మందులో** ఐస్ వాటర్ ఎందుకు కలుపుకుంటారంటావ్?"

"ఏదో వేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడుగా ఉంటాయని.."

**ఓ పెద్దమనిషి** బార్‌లో టేబిల్ ముందుకు వంగి కూర్చొని బ్రాందీకి ఆర్డర్ చేశాడు. నడుం వంగిపోయి ఉంది. శరీరం ముడతలు పడింది. తల ముగ్గుబుట్టలా నెరిసిపోయింది. అయినా గ్లాసు మీద గ్లాసు పట్టిస్తుంటే బేరర్ ఆశ్చర్యపోయాడు.

"ఇంత వయసొచ్చినా మీరిలా హుషారుగా ఉన్నారు. గ్లాసు మీద గ్లాసు పట్టించేస్తున్నారు. ఇంతకీ మీ ఆరోగ్యరహస్యం ఏమిటి?" అని అడిగాడు.

"ఏముందీ..నేను దేన్నీ గురించి ఎక్కువగా ఆలోచించను. చైన్ స్మోకర్ ని మందు భాయ్‌ని. వ్యాయామం జోలికి పోను. రోజూ మీ బార్ కి వచ్చి బీరు, బ్రాంది కలిపి మరీ తాగేస్తాను..అదే నా ఆరోగ్య రహస్యం.." అన్నాడు.

"అలాగా.. ఇంతకీ మీ వయస్సెంత?" అడిగాడు వెయిటర్.

"పాతికేళ్ళు..!" వణుకుతూ జవాబిచ్చాడు ఆ ప్రశాంతానంద స్వామి!!

**"మమ్మీ!** మేం జూలో ఏనుగుల్లా ఆడుకుంటున్నాం..నువ్వు మాకు హెల్ప్ చేస్తావా?" అడిగారు పిల్లలు.

"అలాగే..ఇంతకూ నేనేం చేయాలి?"

"నువ్వు జూ చూడ్డానికి వచ్చావన్నమాట! అందుకని మేం తినేవన్నీ నువ్వు పెడతావాన్న మాట..సరేనా?" ముక్తకంఠంతో అన్నారు పిల్లలు.!




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### అందుకే..!

**కొత్తగా** పుట్టిన బిడ్డని ఇంటికి తెచ్చాక ఆరేళ్ళ బుడుగు తల్లిని అడిగాడు

"మమ్మీ..చెల్లిని ఎక్కడినుంచి తెచ్చావు?"

"స్వర్గం నుంచి.."

"ఎవరిచ్చారు?"

"దేవుడు.."

ఆ రాత్రి బుడుగు తల్లితో అన్నాడు
"దేవుడు చెల్లిని మనకెందుకిచ్చాడో తెలుసా మమ్మీ!? అక్కడ కూడా ఇలా చెవులు చిల్లులు పడేలా ఏడిచి, పక్క తడిపి గలాటా చేసి ఉంటుంది.."

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

రెండు చీమలు దారిలో వెళుతున్నాయి. వాటికి దూరంగా ఓ ఏనుగు రావడం కనిపించింది.
వాటిల్లో ఓ చీమ అంది " ఏరా.. ఆఁ.. ఏనుగుని ఢీ కొడదామా?"
రెండో చీమ సర్ది చెప్పింది.. " వద్దులేరా..మనం ఇద్దరం ఉన్నాం.. పాపం. అది ఒంటరిగా ఉంది కదా!"

❀❀

మతిమరుపు ప్రొఫెసర్ గారితో ఓ రోజు భార్య అంది " ఏమండీ.. మన అబ్బాయి ఎదురింటి సుబ్బారావు గారమ్మాయిని ప్రేమిస్తున్నాడంట.."
"సర్లే..చేసేదేముంది..అలానే ఆ అమ్మాయికే ఇచ్చి పెళ్ళి చేసేద్దాములే.."
"ఏడ్చినట్లే ఉంది మీ సలహా! మన అబ్బాయికి ఇంకా పదేళ్ళనండీ.."
"ఓ..అలానా.." అంటూ పుస్తకాల్లో తలదూర్చాడు మతిమరుపు ప్రొఫెసర్.

❀❀

హోరా హోరీగా జరిగిన వేలం పాటలో ఓ పెద్దావిడ రామచిలకని కొనుక్కుంది.
" ఈ చిలక బాగా మాట్లాడుతుందని నమ్మకమేమిటీ..?" అంది ఆవిడ.
"ఇంకా నమ్మకపోతే ఎలా మేడమ్! ఇందాకట్నుంచి మీతో పోటీపడి వేలంపాట పాడింది ఎవరనుకుంటున్నారు?" చల్లగా చెప్పాడు వేలం వేసిన వ్యక్తి.

❀❀

ఒక సర్కస్ యజమాని బార్ కెళ్ళాడు. అక్కడ తిరగేసిన గిన్నెమీద ఓ బాతు డాన్సు చేయడం చూసి ఆశ్చర్యపోయాడు. అలాంటి బాతు తన సర్కస్ కి పెద్ద ఆకర్షణ అవుతుందని అంచనా వేసి, హోటల్ యజమాని దగ్గరకెళ్ళి "పదివేలు ఇస్తాను. ఇంకో మాట చెప్పకుండా బాతుని నాకిచ్చెయ్" అన్నాడు.
పదివేల రూపాయల బాతుని చంకన పెట్టుకుని సర్కస్‌లో తక్కినవాళ్ళకి ఆ బాతు ఆట చూపించబోయాడు. బాతు డాన్స్ చేయడం కాదు కదా..కదలను కూడా కదలలేదు. ఒళ్ళుమండి హోటల్ యజమాని దగ్గరకు వచ్చి తిట్టిపోశాడు.
"ఆ కుండ కింద కొవ్వొత్తి వెలిగించి పెట్టకపోతే ఎలాగండి బాబూ?" అంటూ నెత్తికొట్టుకున్నాడు హోటల్ వాడు.

ఓ పెద్ద మనిషి చిలకను కొని దానికి మాటలు నేర్పుదామని ప్రయత్నిస్తున్నాడు.
"హల్లో ..హల్లో.." అని మళ్ళీ మళ్ళీ చెబుతున్నాడు.
నిద్రపోతున్న ఆ చిలక ఒక కన్ను తెరిచి
"ఇందాకటి నుంచి చూస్తున్నాను.. ఏంటి చెవిలో ఒకటే గోల? లైన్లు బిజీగా ఉన్నాయి..తర్వాత ట్రై చెయ్యి" అని చెప్పేసి మళ్ళీ నిద్రలోకి జారుకుంది.

" మా ముత్తాత నెపోలియన్‌తో పోరాడితే మా తాత ఏకంగా రష్యావాళ్ళతో పోరాడేడురా.. ఇహ పోతే మా నాన్న ఏకంగా అమెరికా వాళ్ళతోనే పెట్టుకున్నాడు..."
" మీ వంశం మొత్తం అంతా గొడవలు పెట్టుకునే వాళ్ళే ఉన్నారన్న మాట.. మీ వాళ్ళకి ఎవరితోనూ సరిపడదా ..ఏంటి?"

"ఏరా బుడుగూ.. అరటి పండుని తొక్క ఒలుచుకోకుండానే ఉన్న పళంగా తినేస్తున్నావ్?" బుడుగు వాళ్ళమ్మ అడిగింది.
"లోపల ఏముంటుందో నాకు తెలియక పోతే కదా!?"

"ఆ అమ్మాయికి ప్రేమించిన వాడితోనే పెళ్ళి జరిపిస్తున్నా ఎందుకురా ఇంకా దిగులుగా ఉంది?"
"శుభలేఖలో పెళ్ళికొడుకు పేరుముందు చిరంజీవి అని ఉందటగానీ తన పేరుకు ముందు కత్రినా కైఫ్ అని లేదట! అదీ బాధ!!"

" మా పెళ్ళయి పదేళ్ళయింది... ఐనా ఇంకా.."
"ఏమిటి..పిల్లలు పుట్టలేదా..?"
"కాదు.. మావారికి వంట చెయ్యడం ఇంకా రాలేదు.."

జంబులింగానికి చాలా సంవత్సరాల తర్వాత చిన్నప్పటి టీచర్ కనిపించాడు.

"ఏరా..జంబులింగం బావున్నావా?"

"బావున్నాను సార్.. మీరు చిన్నప్పుడు స్కూల్లో చెప్పినట్లే చక్కటి ఆరోగ్యం కోసం పెందరాళే కడుకుని పెందరాళే లేవటం అలవాటు చేసుకున్నానండి.."

"వెరీ గుడ్! ఆరోగ్యం బాగుందా?"

"ఆరోగ్యం చాలా బావుందండీ...కాని మా  ఆవిడ మాత్రం..నన్నొదిలేసి వెళ్ళిపోయిందండీ.."




# నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

ఓ అడవిలో కొంత భాగాన్ని కొట్టి అక్కడ ఫేక్టరీ నిర్మించుకోవాలనుకున్నారు ఓ కంపెనీ వారు. కట్టెలు కొట్టే వృత్తిలో ఉన్న ఒకతన్ని పిలిచి తమకు కావలసిన భాగాన్ని కొట్టడానికి ఎంతకాలం పడుతుందని అడిగారు.

"ఒక్కరోజు.." చెప్పాడతను.

సన్నగా రివటలా ఉన్న అతని వంక అనుమానంగా చూస్తూ అడిగాడు.

"ఇదివరకు ఈ పని ఎక్కడచేశావు? వాళ్ళని నీ అనుభవం గురించి ప్రశ్నించవచ్చా?"

"నేను గతంలో పనిచేసిన చోట ప్రశ్నించడానికి ఇప్పుడు అక్కడ ఎవరూ లేరు.."

"ఇంతకు ముందు ఏ అడవిలో చెట్లు కొట్టావసలు?"

"థార్ అడవిలో.."

"థార్ అడవా? థార్ ఎడారి కదా.. అడవి అంటావేమిటి?"

"అది ఇప్పుడు..కానీ నేను చెట్లు కొట్టకముందు దాన్ని థార్ అడవి అని పిలిచేవారు" జవాబు చెప్పాడా యువకుడు.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

ప్రమాదవశాత్తూ సముద్రంలో మునిగిపోయిన ఓడలోంచి ప్రాణాల్తో బయటపడి దగ్గర్లో నిర్మానుష్యంగా ఉండే చిన్ని దీవికి చేరుకున్నాడో నావికుడు. అయిదేళ్ళు గడిచాయి. ఓ రోజు ఆ ప్రాంతంలో ఒక ఓడ చేరుకోవడం అందులోంచి, అందులోంచి అధికారి ఒడ్డుకు రావడం చూసి సంతోషం పట్టలేక అటుగా పరుగెత్తాడు. పడవలోంచి దిగిన అధికారి ఓ వార్తాపత్రికల కట్ట అందించాడు నావికుడుకి. "ఈ పత్రికలన్నీ నేనేం చేసుకోనూ..?" ఆశ్చర్యంగా అడిగేడు నావికుడు. "ప్రపంచం ఇప్పుడెలా ఉందో అవన్నీ చదివి తెలుసుకో.. అప్పుడు చెప్పు - నిన్ను రక్షించాలో..వద్దో.." అన్నాడు అధికారి.

❀❀

"అమ్మా ..మన నానీగాడు వలన ఎదురింటి కిటికీ తలుపు బద్దలయి పోయిందమ్మా.."
"ఎలా?"
"నేను వాడి మీదకు రాయి విసురుతుంటే వాడేమో గబుక్కున వంగున్నాడు.."

❀❀

"మీకు నూట పది సంవత్సరాలు వచ్చాయి కదా.. మీరు ఇంతకాలం జీవించడానికి గల ముఖ్యకారణం ఏంటి?" అడిగాడు విలేకరి.
ఆవిడ కాసేపాగి "నేను నూటపది సంవత్సరాల క్రిందట పుట్టడం వల్లనే అయివుంటుంది.." చెప్పింది ఆ వృద్ధురాలు.

❀❀

"నేను నా మైండ్ మార్చుకున్నానోయ్.." అన్నాడు జంబులింగం.
"కనీసం కొత్తమైండైనా సక్రమంగా పనిచేస్తోందో లేదో చూసుకో.." పరధ్యాన్నంగా అన్నాడు సోమలింగం.

❀❀

"బుడుగూ..తలనొప్పి వస్తే మీ ఇంట్లో ఏం చేస్తారు?"
"నన్నూ, చెల్లినీ ఆడుకోమని బయటికి పంపిస్తారు.."

❀❀

మతిమరుపు ప్రొఫెసర్ గారు పాఠం ముగించి క్లాసునుంచి వెళ్ళిపోతూ " నా కోటు ఎవరైనా చూశారా?" అని అడిగేరు.
" మీ ఒంటిమీదనే ఉంది సార్.." చెప్పారు పిల్లలంతా.
" థేంక్యూ.. మీరే గనక చెప్పకపోయి ఉంటే అది లేకుండానే వెళ్ళిపోయి ఉండేవాడిని.." అన్నారు మతిమరుపు ప్రొఫెసర్‌గారు.

❀❀

"మెరుపుకీ, విద్యుత్తుకీ తేడా ఏంటో చెప్పగలరా?" అడిగారు సైన్సు టీచర్.
"మెరుపుకయితే బిల్లు కట్టనవసరం లేదు సార్.." ఠక్కున చెప్పాడు ఓ కుర్రాడు.

❀❀

"పెద్దపేగులతో కలపబడే సన్నని గొట్టాన్ని తొలగించారనుకో, దాన్ని ఎపెండెక్టమీ అంటారు. అదే గొంతులో కండ తొలగించడాన్ని టాన్సిలెక్టమీ అంటారు. నీ తలమీద పెరిగేదాన్ని తొలగించారనుకో..దాన్ని ఏమంటారో తెలుసా..?"
"నా కైతే తెలీదు.."
" ఆ మాత్రం తెలీదా.. క్షవరం అంటారు..!"

❀❀

సంగీతం అంటే చెవికోసుకునే ఓ మేజర్ అవసానదశలో హాస్పిటల్లో చేరాడు. చివరికోరికగా ఏదైనా వాద్య సంగీతం వినాలనుందని అడిగాడు. సరేనని పక్కనే ఉన్న మిలటరీ గ్రౌండ్స్ నుంచి బ్యాండ్ మేళాన్ని పిలిపించారు. వాళ్ళు కూడా విపరీతమైన మిలటరీ అభిమానంతో వాయించారు. డాక్టర్లనందరినీ ఆశ్చర్యంలో ముంచేస్తూ మేజర్ కోలుకున్నాడు. తక్కిన పేషెంట్లంతా ఒక్కడు మిగలకుండా మొత్తం చనిపోయారు.!!

❀❀

"ఆ భార్యాభర్తలిద్దరూ మేడ్ ఫర్ ఈచ్ అదర్ అటగా.."
"అవును ..పడుకున్నప్పుడు ఆయన గురక పెడతాడు. ఆవిడకేమో చెవుడు.. ఇంకా అంతకన్నా ఏం కావాలి..!?"

❀❀

"శైలూ.. ఇప్పుడు నువ్వు చెప్పబోయే ఒక్కమాట..నన్ను ప్రపంచంలో అందరికంటే అత్యంత అదృష్టవంతుడిగా చేస్తుంది. దయచేసి చెప్పు.. నన్ను పెళ్ళిచేసుకుంటావా ? లేదా?"

"ఛస్తే చేసుకోను.."

"హమ్మయ్య.. ఇక నా అదృష్టానికి తిరుగు లేదన్నమాట.."

❀❀

"తొందరగా పడుకుని పెందరాళే లేవడం మంచి అలవాటు.. నన్ను చూడు..తొందరగా పడుకుని కోడితో పాటు నిద్రలేచి పోతాను.. మరి నువ్వో?" అడిగింది మనవడ్ని ఓ బామ్మగారు.

" నీలా.. నాకు కోడి దగ్గర పడుకోవడం యిష్టం లేదు నాన్నమ్మా.. నా మంచం మీదే నేను పడుకుంటాను.."

❀❀

" ఓ అయిదు రూపాయలు అప్పు కావాలోయ్.." అడిగాడు ఆనందరావు.

"దేనికి..?" అన్నాడు దేవేందర్.

"ఆర్థిక పరమైన క్రమశిక్షణ లేకపోవడం వలన కలిగే అనర్థాలు అంటూ ఓ వ్యాసం రాశాను. అది పత్రిక్కి పంపడానికి.." చెప్పాడు ఆనందరావు.

❀❀

"నాకు ఎలుకల బోనొకటి ఇవ్వండి. తొందరగా వెళ్ళిపోవాలి.. రైలు టైమై పోతోంది. ఎలాగైనా ఈ రైలు పట్టుకోవాలి.." దుకాణంలోకి వచ్చి ఆయాసపడుతూ అడిగింది ఓ పెద్దావిడ.

"రైలు పట్టేంత పెద్దబోనులు మా దుకాణంలో లేవమ్మా.." చెప్పాడు దుకాణదారుడు.

❀❀

"నా పెళ్ళయ్యాక ఒకే ఒక్కసారి మా ఆవిడ నా మాట విందిరా.." గొప్పగా చెప్పుకున్నాడు జంబులింగం తన మిత్రుడితో.

"అలాగా.. ఎప్పుడో అది?"

"ఆ మధ్య భూకంపం వచ్చినప్పుడు..'ఏమేవ్ బయటి కొచ్చెయ్.. - అని అరిచా.. అంతే ఠక్కున బయటికొచ్చేసింది.!

*****




## నెలనెలా నవ్వుల పండగ

### కామెడీ క్లబ్ కథలు — మల్లాది వెంకటకృష్ణమూర్తి

**యమధర్మరాజు** ముందుకు ఇద్దరు ప్రాణులని విచారణకి తీసుకువచ్చారు యమభటులు. వారిలో కరు హరికథలు చెప్పే దాసుగారు, ఇంకొకరు ఆర్.టి.సి బస్ డ్రైవర్.

యమధర్మరాజు ఇద్దరి చిట్టాలు తిరగేసి బస్ డ్రైవర్‌ని స్వర్గానికి, దాసు గారిని నరకానికి పంపమని చెప్పాడు. తన భటులతో. అది విన్న దాసుగారు
"రామ ..రామ.. ఇదెక్కడి అన్యాయమండీ. నిత్యం రామనామం జపించి, రామకథని ప్రచారంలో ఉంచినవాడికి నరకమా? బస్ డ్రైవర్‌కి స్వర్గమా? ఇదేం న్యాయం యమధర్మరాజా!?" అని మొరపెట్టుకున్నాడు.

అందుకు యమధర్మరాజు ఇలా జవాబిచ్చాడు..

"దాసుగారూ! తమరి హరికథా కాలక్షేపానికి వచ్చిన వాళ్ళంతా పగలయినా మీ గొంతు వినగానే నిద్రపోయేవారు. అదే రాత్రయినా ఇతని బస్సు ఎక్కిన ప్రయాణీకులు ప్రాణాలుగ్గబట్టుకుని మేలుకుని దైవస్మరణ చేసేవారు. అదీ తేడా..!"

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**ఓ ప్రొఫెసర్ గారు** రోడ్డుమీద వెడుతుండగా హఠాత్తుగా పెద్దవాన మొదలైంది. వెంటనే ఆయన నెత్తిమీద 'కేప్' ని మడిచి జేబులో పెట్టుకున్నాడు. అతని తల తడిసిపోతోంది. అది గమనించిన ఓ మిత్రుడు అడిగాడు " అయ్యా.. టోపీ తీసేశారెందుకు? తల తడిసిపోతోంది కదా!?"
"ప్రస్తుతం నాకు సగం బట్టతలే! తడిసిపోయినా అయిదు నిమిషాల్లో ఆరిపోతుంది. టోపీ తొందరగా ఆరదు కదా.. అందుకనే.. ఇలా.." అదీ ప్రొఫెసర్ గారి సమాధానం.!

❀❀

**జొన్నకంకి** పొడుచుకుని తింటోంది ఓ కోడి. అంతలో మేక ఒకటి వచ్చింది. కంకి గురించి రెండూ పోట్లాడుకున్నాయి. కంకి పట్టుకుని పారిపోయింది కోడి.
"ఇంకెన్నాళ్ళులే నీ సంబరం..! సంక్రాంతి వస్తోందిగా!?" అంటూ పళ్ళు కొరికింది మేక.!

❀❀

**"మా గుర్రం** చాలా తెలివైందిరా..దానికి అన్నీ భలేగా తెలుసు.."
"మంచిదేగా..?"
"ఏం మంచి! ఎప్పుడేనా ఎత్తునుంచి దూకాల్సి వస్తే అది ఆగిపోయి నన్ను ముందుకి తోస్తుంటే..!"

❀❀

**సెలవుల్లో** విహారయాత్రకు వచ్చినవాళ్ళు తన గుర్రానికి ఏమైనా పెడతారేమోనని భయంతో పొలానికున్న కంచెకి ఓ చిన్న సైన్ బోర్డు తగిలించారొకాయన.
"రొట్టెలు, కేకులు లాంటివి గుర్రంచేత తినిపించ వద్దు" అని సైను బోర్డులో రాసి పెట్టాడు. కొద్దిసేపటికి చూస్తే బోర్డుకింద ఇలా రాసిఉంది..
"పై నున్న నోటీసుని ఎవరూ పట్టించుకోనవసరం లేదు.. - ఇట్లు - గుర్రము..!"

❀❀

"**నా దగ్గర** లెక్కలు వచ్చిన చిలకుందిరా." అన్నాడు బుడుగు.
"నిజమా?"
"అవును.. రెండులోంచి రెండు తీసేస్తే ఎంత అనడిగితే ఏం మాట్లాడ్డం లేదు మరి!"

❀❀

**చలికాలం** రోజుల్లో ఉదయాన్నే చెర్రీపళ్ళకోసం చెట్టు ఎక్కుతోంది ఓ నత్త.
అదిచెట్టు ఎక్కడం చూసిన ఓ కుమ్మరి పురుగు "ఎందుకు అనవసరంగా ఎక్కుతావ్? నీ సమయం అంతా వృధా చేసుకుంటున్నావ్ తెలుసా? ఆ చెట్టుకి అసలు పళ్ళే లేవు కదా..!?"
"తెల్సు..ఐన నేను పైకి ఎక్కే సమయానికి ! ఆ పళ్ళు వస్తాయిలే.." అన్నది నత్త ఆశగా పైపైకి పాకుతు.!

❀❀

మందుకొట్టడం వలన కలిగే అనర్థాలను గురించి వివరంగా చెబుతూ "చూశారా.? తాగడం వలన ఎన్ని నష్టాలు కలుగుతున్నాయో. మీకు పూర్తిగా తెలియదు. ఒక బకెట్లో నీళ్ళు, మరో బకెట్‌లో మందుపోసి దారిన పోయే గాడిద ముందు పెడితే ఏం తాగుతుందో తెలుసా..?" ప్రశ్నించాడు స్వామీజీ.
"నీళ్ళే..నీళ్ళే.. " ముక్తకంఠంతో బదులిచ్చారు సభుకులంతా!
"ఎందుకో తెలుసా?" మళ్ళీ ప్రశ్నించారు స్వామీజీ.
"అది బుద్ధిలేని గాడిద కాబట్టి.." సభికుల్లోంచి అరిచాడో తుంటరి..!

❀❀

"ఆ బీరెందుకురా .. అలా సీసాల మీద సీసాలు పట్టించేస్తున్నావు?"
"బుగ్గలు రంగు తేల్తాయని.."
"అయితే ఆకు కూరలు తినరా. బుగ్గలు మరింతరంగు తేల్తాయి.."
"ఆఁ.. పోవోయ్.. ఆకుపచ్చ రంగు బుగ్గలు ఎవరికి కావాలి..!?"

❀❀

క్లాసులో టీచర్ పిల్లలని చదివిస్తున్నారు.

"ఒరేయ్... పరీక్షలు దగ్గరికి వచ్చేస్తున్నాయి. దగ్గరికి రావడమే కాదు.. పరీక్షాపత్రాలు కూడా ప్రింటింగ్ ప్రెస్‌లో ఉన్నాయి... ఈ పాటికి మీరు అన్నీ చదివేసి ఉండాలి. ఇంకా ఏమన్నా అనుమానాలు ఉంటే యిప్పుడే అడగండి.." అన్నారు టీచర్.

క్షణకాలం పాటు క్లాసంతా నిశ్శబ్దంగా ఉండిపోయింది.

"సరస్వతీ ప్రింటింగ్ ప్రెస్ లో ఉన్న క్వశ్చన్ పేపర్లు మనవే కదూ టీచర్..!?" గట్టిగా అరిచాడో వెనక బెంచీ కుర్రాడు.

❀❀

"లెక్కలన్నీ కష్టపడి చివరిదాకా చేశావు గానీ.. వేటికీ జవాబులు వెయ్యలేదేం..!?"

అడిగింది టీచర్.

"నా కెప్పుడూ తప్పు వచ్చేది అక్కడే టీచర్..." అంటూ చెప్పింది ఆ అమ్మాయి.!

❀❀

"ఏం జరుగుతోందక్కడ? మేకను బలి ఇస్తున్నారెందుకు?" ఒక ఆసామి దారిన పోతున్న దానయ్యను అడిగాడు.

"అదా.! వన్యమృగ సంరక్షణ కేంద్రం ఆఫీస్ ప్రారంభోత్సవం చేస్తున్నార్లే.. అందుకనీ..."

❀❀

" నా కుక్క ఎంత తెలివైందో తెలుసా? నేను షాపుకి కోడిగుడ్లకోసం పంపితే ఏవి తాజాగా ఉన్నాయో చూసి మరీ తెస్తుంది.." అన్నాడు సుబ్బారావు.

"నా కుక్క ఇంకా తెలివైంది తెలుసా.. షాపుకి వెళ్ళి నా బ్రాండ్ సిగరెట్లు, లైటర్ అన్నీ జాగ్రత్తగా తెస్తుంది.." గొప్పగా చెప్పాడు అప్పారావు.

"మరి నీ కుక్క సంగతేమిటి?" యిద్దరూ రంగారావుని అడిగారు.

"మీ కుక్కలు వెళ్ళే స్టోర్‌ని నా కుక్కే నడుపుతోంది.." కూల్‌గా చెప్పాడు రంగారావు...!



# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**ఓ ధనవంతుల అమ్మాయి** తను ప్రేమించిన అబ్బాయిని తన ఇంటికి భోజనానికి తీసుకొచ్చింది.

భోజనాలయ్యాక ఆ పిల్ల తండ్రి కాబోయే అల్లుడిని కొన్ని ప్రశ్నలు వేయసాగాడు.

"నువ్వు ఏం చేస్తుంటావు?"

"వేదాలమీద, భగవంతుడిమీదా పరిశోధన చేస్తున్నాను.." జవాబు చెప్పాడతను.

"నీ చదువుకి తగ్గ ఉద్యోగం ఎక్కడ దొరుకుతుంది?"

"అది భగవంతుడే చూసుకుంటాడు"

"మరి మీరుండడానికి ఓ పెద్ద ఇల్లు కావాలి కదా!?"

"అదీ భగవంతుడే చూసుకుంటాడు.."

"మరి మీకు పిల్లలు పుడితే వాళ్ళని ఎలా పోషిస్తావు?"

"భయపడకండి.. భగవంతుడే ఆ విషయమూ చూసుకుంటాడు.."

పిల్లతండ్రి ఏమి అడిగినా "అంతా ఆ భగవంతుడే చూసుకుంటాడు.." అని జవాబిచ్చాడా కుర్రాడు.

అతనెళ్ళాక పిల్ల తల్లి అడిగింది తన భర్తని

"కుర్రాడితో చాలాసేపు మాట్లాడారు కదా, ఏమంటాడు?"

"ఉద్యోగానికీ, ఇంటికీ, పిల్లల పోషణకి, వాళ్ళ పెళ్ళి ఖర్చులకి అతని దగ్గర డబ్బు లేదు.. కాకపోతే నేను భగవంతుడినను కుంటున్నాడు.." జవాబు చెప్పాడాయన.!!

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"పక్క వీధిలో** కవిశ్రీ ఉన్నాడు తెలుసా?"

"అవును.."

"అతడు చాల తెలివైన వాడు.."

"ఎలా?"

"తన కవితల్ని కేవలం చెవిటి వాళ్ళకే వినిపిస్తాడు..!"

❀❀

**"డాక్టర్..** దయచేసి నన్ను పరీక్షించి నా రోగానికి చికిత్స చేయాలి. అదేం మాయరోగమో..ఎప్పుడూ నాకు నా కళ్ళజోడు కనబడి చావదు. అదెక్కడ పెట్టానో గుర్తుకురాక చస్తున్నాననుకోండి.."

"ఇంతకీ నీకున్న జాడ్యం మతిమరుపా ? లేక దృష్టిలోపమా.. వీటిలో దేనికి చికిత్స చేయాలి?"

❀❀

**"ఏమిటి..** ఈ రోజిలా ఆఫీసుకి వచ్చేశావు డైరెక్టుగా..?" ఆశ్చర్యంగా అడిగాడు జంబులింగం, తనని చూసేందుకు ఆఫీసుకి వచ్చిన తన భార్యతో.

"మరేం లేదండీ.. ఇంట్లో పనిమనిషి కనబడటం లేదు. మీరు ఆఫీసులో ఉన్నారో లేదో చూద్దామని.."

❀❀

**రోడ్డుమీద** వెళుతున్న జంబులింగాన్ని ఇద్దరు అపరిచితులు ఆపేశారు.

"దయచేసి ఒక రూపాయి నాణెం ఇస్తారా?"

"ఎందుకు?"

"మీ రిస్టువాచీని, పర్సుని ఇప్పుడు దొంగతనం చేస్తాం కదా.. మరి వాటిల్లో ఎవరేది తీసుకోవాలో టాస్ వేసుకోవాలి.."

❀❀

**"చిన్ని కృష్ణుడు** గోవర్థనగిరిని అలా చిటికెన వ్రేలితో ఎత్తి గోవుల్ని , గోపాలురనీ కాపాడాడు.." అంటూ చెబుతున్నాడు జంబులింగం కొడుకు బుడుగుతో..

"అంతా అబద్ధం.. అంత గొప్ప ఘనకార్యం చేసినప్పుడు మరి గిన్నీస్‌బుక్ లో అతని పేరు లేదేం?" ఎదురు ప్రశ్న వేశాడు బుడుగు.

❀❀

**"మన కొత్తకోడలు** నన్ను లెక్క చేయడం లేదండీ.." ప్రొఫెసర్ పరబ్రహ్మంతో చెప్పింది భార్య ఆండాళమ్మ.

"పాపం.. లెక్కల్లో ఆ పిల్ల పూర్ ఏమోనే.." న్యూస్ పేపర్ లోంచి తలెత్తకుండా అన్నాడు ప్రొఫెసర్ పరబ్రహ్మం.

❀❀

**"అన్నట్టు** ఆ ప్రకాష్‌ని పెళ్ళిచేసుకోను అన్నావట ఎందుకూ?"

"అతనొట్టి పిరికివాడు.. అతనితో జీవితంలో సుఖపడలేం.."

"నిన్ను కట్టుకోడానికి సిద్ధపడినవాడు పిరికివాడెలా అవుతాడు.. భలేదానివే.!"

❀❀

**అప్పారావు,** పాపారావు 'దొంగ' మిత్రులు. ఒకళ్ళు జైలు కెళితే ఇంకొకళ్ళు బెయిల్ ఇప్పించుకోవడం ఆనవాయితీ.. ఓసారి ఇద్దరూ జైల్లో ఉండాల్సి వచ్చింది.

"ఎట్టాగో అట్టా నువ్వు తప్పించుకుని బయటపడు. నాకు బెయిలివ్వొచ్చు.." అన్నాడు అప్పారావు.

"నీకు బెయిలిచ్చాక తప్పించుకున్నందుకు నన్ను బొక్కలో తోస్తారుగా.." అనుమానం వెలిబుచ్చాడు పాపారావు.

"అప్పుడు నేను బయటే ఉంటాగా.. నీకు నేను బెయిలిప్పిస్తాను.." అన్నాడు అతి తెలివి అప్పారావు.

❀❀

"**థియేటర్ లో** కాకుండా వేరేచోట శతదినోత్సవం జరుపుకున్న సినిమా మాదొక్కటే..!"
"ఎక్కడేంటి?"
"సెన్సారు ఆఫీసులో..!"

❀❀

"**మీ నాన్నగారేం** చేస్తుంటార్రా బుడుగూ?"
"మా అమ్మగారేం చెబితే అది చేస్తుంటారండీ.."

❀❀

"**ఆర్టిస్టు గారూ..** నా బొమ్మగీసి పెట్టాలండి. అచ్చం నాలాగే ఉండాలి. బావుండాలి.." అంది హీరోయిన్. "రెండిట్లో ఏదో ఒకటి మాత్రమే కుదురుతుంది. బాగా లోచించుకుని చెప్పండి.." నిర్మొహమాటంగా చెప్పాడు ఆర్టిస్టు.

❀❀

**సాయంకాలం** పార్టీ జరుగుతోంది. అతిథులలో ఒకామె పార్టీ ఇస్తున్నావిడ వద్దకు వొచ్చింది.
"ఇందాక ఓ అందమైన అమ్మాయి కూల్ డ్రింక్స్ ఇస్తూ కనబడింది. ఆ అమ్మాయి ఎక్కడ?"
"ఏం? మీకు కూల్ డ్రింక్స్ కావాలా?"
"అబ్బే... మా ఆయన కావాలి..!"

❀❀

**బతికున్నంతకాలం** భర్తను తిట్టి, కొట్టి వేధించిన భర్య ఆఖరికి చచ్చిపోయింది. స్మశానాన్నుండి ఆనందంగా తిరిగి వచ్చిన భర్త ఇంటి తలుపు తీస్తుండగా గాలి గట్టిగా వీచి పైనున్న పెంకు అతని నెత్తిమీద పడింది. "హుఁ.. పైలోకానికి వెళ్ళిందో లేదో.. అప్పుడే ప్రారంభించిందన్న మాట!" అంటూ వాపోయాడతను..!!

❀❀

**"నేనేం మంచి** పనిచేసినా మీరు గుర్తించరు. మీ ప్యాంటు జేబులో చిల్లుంటే రాత్రికి రాత్రే కుట్టిపెట్టాను. కనీసం థ్యాంక్స్ అయినా చెప్పలేదు.." వాపోయింది ఆండాళమ్మ.

"థ్యాంక్స్ మాట తర్వాత గానీ, నా జేబుకు చిల్లున్నట్లు నీకెలా తెలిసిందో చెప్పు ముందు.."




## నెలనెలా నవ్వుల పండగ

### కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**ఓ బాంక్ ,** తమ ఆఫీసులో లీగల్ ఎడ్వైజర్ పోస్టుకోసం కొందరు లాయర్లని ఇంటర్వ్యూ చేస్తోంది. "మాకు నిజాయితీగల లాయర్లు ముఖ్యం. ఎందుకంటే నగదు చేతులుమారే వ్యాపారం మాది. " ఓ అభ్యర్థితో చెప్పాడు ఇంటర్వ్యూ బోర్డు మెంబర్.

"నేను నిజాయితీ గలవాడినండీ.. నా చదువుకి మా నాన్నగారు పదిహేనువేల రూపాయలు అప్పు ఇచ్చారు. చదువు పూర్తయ్యాక నా మొదటి కేసుతో ఆ మొత్తం ఆయనకి నయాపైసా తగ్గకుండా తిరిగి ఇచ్చేశాను." చెప్పాడా అభ్యర్థి.

"అలాగా..!? మీ మొదటి కేసు ఏమిటి?" అడిగాడు.

"ఆ పదిహేను వేలకి మా నాన్నగారు నామీద వేసిన వ్యాజ్యం.." చెప్పాడా అభ్యర్థి.!

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"పాడటం** వలన రక్తం వేడెక్కుతుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు ..మీకు తెలుసా?" అంది సూర్యాకాంతమ్మ.
"నిజమే.. ఎందుకంటే నువ్వు పాడుతున్నప్పుడల్లా నా రక్తం వేడెక్కుతూ ఉంటుంది..." ఒప్పుకున్నాడు భర్త జంబులింగం.

ఒకావిడ వాళ్ళాయన గురించి చెప్పుకుంటోంది.
"ఆయనకు దురలవాట్లు ఏమీ లేవు తెలుసా? పేకాట ఆడరు, తాగరు, చీకటి పడే లోపునే ఇల్లు చేరుతారు."
ఆ స్నేహితురాలు వెక్కిరింతగా అడిగింది "సిగరెట్లు కూడా తాగరా!?"
"తాగుతారనుకో.. సుష్టుగా, తృప్తిగా భోంచేసినప్పుడు ఓ సిగరెట్ తాగందే తోచదంటారు. అంటే ఏడాదికి ఒకటి రెండు సార్లన్నమాట. అదేమైనా పెద్ద అలవాటా?"

"దొంగతనం జరగ్గానే మీరు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఇంటికి వెళ్ళగానే బీరువా తెరిచి ఉందంటున్నారు. వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడి వున్నాయని అంటున్నారు. అయినా మీకసలు అనుమానం రాలేదా? " అడిగేడు పోలీసు.
"దొంగలు పడ్డారని నాకేం తెలుసు? ఎప్పటిలాగా మా ఆయన సాక్సుల కోసం వెతుక్కున్నారేమోనని అనుకున్నానంతే.." అంది భార్యమణి.

రాత్రి సమయం.. చల్లగాలి వేస్తోంది.
"నేను పాట పాడతాను. మీరు తాళం వేయండి.." అంది భార్య.
"తాళం ఎప్పుడో వేశాను. ఇక ఎవరూ రారు. నువు పాడటం మొదలెట్టు.." అన్నాడు భర్త ధీమాగా.

"మా ఆవిడ మాట్లాడుతూ ఉంటే ఈ భూప్రపంచంలో ఎవ్వరూ అడ్డురాలేరు గాక రాలేరు."

" మా ఆవిడ మాట్లాడుతూ ఉంటే మాత్రం మధ్యలో ఆటంకం కలుగుతూ ఉంటుంది. ఏంటంటే అప్పుడప్పుడూ ఆవిడ మాట్లాడ్డం ఆపి శ్వాస తీసుకోవాలిగా మరి.."

❀❀

జంబులింగం కిరాణాకొట్టుకి వెళ్ళి బట్టలుతికే సబ్బు ఇవ్వమని అడిగాడు.

కొట్టుయజమాని ఒక సబ్బు తీసిఇస్తూ " ఇది తీసుకెళ్ళండి... మీ బట్టలన్నో తెల్లగా తళతళలాడుతాయి.."

" తెల్లగానా..? నాకున్నవన్నీ రంగు బట్టలే.. ఈ సబ్బు నాకొద్దులే.." అని వెనక్కి తిరిగి చూడకుండా వచ్చేశాడు జంబులింగం..!

❀❀

గ్రంథాలయంలో కూర్చుని ఒకతను సిగరెట్టు తాగుతూ పత్రికలు చదువుతున్నాడు.. అతని పక్కనే ఉన్న జంబులింగం తట్టుకోలేక

"సార్! ఆ గోడకు తగిలించిన బోర్డు చూశారా - పొగత్రాగరాదు.." అన్నాడు అతనితో.

అతను తాపీగా " ఆఁ.. చూశాను.. దాని పక్కనే ఉన్న మరో బోర్డు చూశారా? - దయచేసి మాట్లాడరాదు..!"

❀❀

రైల్లో టి.టి.యి టిక్కెట్లు చెక్ చేస్తున్నాడు. ఓ ప్రయాణీకుడి దగ్గర హాఫ్ టిక్కెట్టు ఉండడం చూసి

"ఏమయ్యా.. గడ్డాలు మీసాలు వచ్చాయి.. సగం టిక్కెట్టు ఎందుకు తీసుకున్నావు?"

" సార్..! మీ రైలుకి నా గడ్డాలు మీసాలు బరువయ్యాయా?"

❀❀

బుడుగుకి జ్వరం వచ్చి చాలారోజులు స్కూలుకి వెళ్ళలేదు. వచ్చాక టీచర్ బుడుగుని కుశల ప్రశ్నలు వేసి.."అ యితే నువ్వు ఎప్పటి నుంచి స్కూలుకి రాలేదు..?" అని అడిగాడు.

"అశోకుడు కళింగ యుద్ధానికి బయలుదేరినప్పటి నుండి రాలేదు సార్.." తడుముకోకుండా చెప్పాడు బుడుగు..!

❀❀

ఒక పత్రికకి సంపాదకురాలిగా పనిచేస్తున్న సూర్యాకాంతమ్మ తన భర్తకి ఇలా ఉత్తరం వ్రాసింది..
శ్రీవారికి నమస్కారములు. మీ ఉత్తరం అందింది. అయితే దాన్ని ఇంతవరకూ చదవలేదు. చదివాక బాగుంటే తప్ప జవాబు రాస్తాను. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.. - భవదీయ మీ శ్రీమతి"

❀❀

"ఏమ్మా విద్యుల్లతా.. హిందీ క్లాసు ఉందని తెలుసుకదా,, మరి నోట్సు ఎందుకు తేలేదు..?"
" హిందీ నోట్ బుక్ రంగు, నేను వేసుకున్న వోణీ రంగుకి మేచ్ కావడం లేదు సార్... అందుకని.."
నసిగింది విద్యుల్లత.!

❀❀

"అవునక్కాయ్.. మీవారికి పొద్దున్నే లేచే అలవాటు ఎలా చేశావ్..?"
"అబ్బే ఏముందీ.. రాత్రి పడుకునే ముంది ఆయన తలగడ కింద బిస్కెట్లు పెట్టి పొద్దున్నే మా టైగర్ కుక్కని ఆయన తలగడ దగ్గర వదులుతాను. మిగతా పనంతా అదే చూసుకుంటుంది..!"

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**ఓ ఫేక్టరీ** వర్కర్స్ యూనియన్ ఏడాదిపాటు స్ట్రయిక్ చేశాక విజయకాంక్షతో చర్చలు జరిపింది. అవి ఫలవంతం కాగానే యూనియన్ లీడర్ బయటికి వచ్చి కార్మికులతో చెప్పాడు.

"మనం గెలిచాం..! ఇకనుంచి ఉదయం తొమ్మిదిన్నరకి కాక పదిన్నరకి పనివేళలు మొదలౌతాయి."

అందరూ హర్షాతిరేకంతో చప్పట్లు కొట్టారు.

"సాయంత్రం అయిదున్నరకి కాక నాలుగున్నరకే ..ఇంటికి వెళ్ళొచ్చు."

జయజయధ్వానాలు మిన్నంటాయి.

"మన జీతాలు నూటయాభై శాతం ఇవాళనుంచి పెరిగాయి."

ఈలలు..కేకలు..!

"మనం స్ట్రయిక్ చేసిన ఈ ఏడాదికి కూడా జీతం ఇస్తారు."

పరమానందం అందరిలో!

"ఇకనుంచి వారంలో మనం ఒక్కరోజు మాత్రమే పనిచేస్తాం!"

అంతా నిశ్శబ్దం!

"ప్రతి బుధవారమా?" విచారంగా అడిగాడో కార్మికుడు.

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"పిల్లలూ..** మీరంతా గాంధీగారి అడుగుజాడల్లో నడవాలి.. తెలుసా?" టీచర్ సీరియస్‌గా చెప్పాడు.

"అవిప్పుడు చెరిగిపోయి ఉంటాయి కదా టీచర్, మరెలా?" బుడుగు ప్రశించాడు అంతే సీరియస్‌గా!

**"అరే బుడుగూ..** కొబ్బరికాయ మనింట్లో ఉన్న దేవుని పటం దగ్గర కొడితే ఎక్కువపుణ్యం వస్తుందా? గుడిలో కొడితే ఎక్కువ వస్తుందా?"

"పుణ్యం సంగతేమో కానీ గుళ్ళో కొబ్బరికాయ కొడితే మనకి ఒక చిప్పే వస్తుంది. అదే మనింట్లో కొడితే రెండు చిప్పలూ మనవే!"

**"బుడుగూ..** హర్షవర్థనుడు ఏ యుద్ధంలో మరణించాడు?"

"ఆయన చేసిన చివరి యుద్ధంలో.."

**"బుడుగూ..** ఆంగ్లేయులు మనదేశానికి ఎప్పుడు వచ్చి ఎప్పుడు వెళ్ళిపోయారు..?"

"హిస్టరీ పుస్తకం 15వ పేజీలో వచ్చి 30వపేజీలో వెళ్ళిపోయారు సార్!"

**భర్త పోయిన** సూర్యాకాంతమ్మని పలకరించడానికి వెళ్ళిన ఛాయాదేవి అడిగింది..

"ఎలా పోయారాయన?"

"మొన్న కాళ్ళు నొప్పిగా ఉన్నాయి పట్టమన్నారు..పట్టాను. నిన్న నడుము నొప్పి అన్నారు.. పట్టాను. ఈ వేళ గొంతునొప్పి అన్నారు.."

**"జంబులింగం..** మీరు మా కంపెనీలో సేల్స్‌మేన్ ఉద్యోగం కావాలని అంటున్నావు గదా! మీ అనుభవం గురించి చెప్పండి.."

" ఉందిసార్! పక్కింట్లో టివి ని అమ్మేశాను. మా ఆవిడ నగలు అమ్మేశాను. దొరికిన ప్రతి సెల్‌ఫోన్ ను అమ్మేశాను.. ఇంకా.." జంబులింగం సందేహంగా ఆగాడు.

❀❀

**"నా పుట్టినరోజు** ఫిబ్రవరి 29న. నాలుగేళ్ళకొకసారి తప్పితే ఫ్రెండ్స్‌కి పార్టీ ఇచ్చే పనే లేదు."

"నా పుట్టిన రోజుకైతే బతిమాలినా ఎవ్వరూ రారు.."

"అదేమిటీ? నీ పుట్టినరోజెప్పుడు?"

"ఏప్రిల్ 1న"

❀❀

**రద్దీగా** ఉన్న సినిమాహాల్లో సీటు వెతుక్కుంటూ వెళుతున్న జంబులింగం ఓ బామ్మగారి మీద పడ్డాడు..

"బుద్దుందా లేదా? మీద పడేప్పుడు కాస్త చూసుకోవద్దూ!?"

"చూసుకుంటే మీ మీదెందుకు పడతానమ్మా!? "

❀❀

**"మీ అమ్మాయికి** మాంచి సంబంధం చూశానండీ.. గవర్నమెంట్ ఉద్యోగం.. మంచి గుణవంతుడు. నిప్పులాంటి సంబంధం..!"

"నిప్పా? ఐతే వద్దులెండి.. మాదసలే పెట్రోలు బిజినెస్.."

❀❀

**"అవును తారగారూ..** మీకు వంట్లో బాగోలేనప్పుడు చిన్నపిల్లల డాక్టర్ వద్దకెళ్తారట.. కారణం తెలుసుకోవచ్చా?" విలేఖరి అడిగాడు.

"నా వయసు గురించి ఎవరికీ అనుమానం రాకూడదని..!"

❀❀

**"ఆ జంబులింగం** వస్తే నేను లేనని చెప్పు" అన్నాడు ఆఫీసర్.

"అలాగే సర్!" అంది రిసెప్షనిస్ట్.

"నువ్వుకూడ పనిచెయ్యడం మానెయ్. లేకపోతే నమ్మడు.." రహస్యంగా చెప్పాడు ఆఫీసర్.

❀❀

**"ఏమిటో డాక్టర్..** ఏ మందూ వేసుకోకపోయినా వళ్ళంతా మత్తుగా ఉంటున్నది" చెప్పాడు జంబులింగం.

"ఉండండి.. బిల్లిస్తాను. మీ మత్తంతా దిగిపోతుంది."

❀❀

**"పక్కదేశపు రాజు** మనదేశం మీద దండెత్తి మహరాణిగారిని ఎత్తుకుపోయారు ప్రభో..." ఆతృతగా చెప్పాడు మహామంత్రి.

" ఆ రాజుకి ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడంలేదు.." తాపీగా అన్నాడు ఈ దేశపు మహరాజుగారు.!

❀❀

**"రాజేశ్వరి క్లాత్ స్టోర్స్‌లో** నీ కోసం నాలుగు పట్టుచీరెలు దొంగతనం చేసుకొచ్చాను.." భార్యతో గర్వంగా చెప్పాడు గజదొంగ గంగులు.

"వాళ్ళు నాలుగు పట్టుచీరెలకి ఒక ఇత్తడి బిందె ఉచితంగా ఇస్తున్నారుగా, మరి ఆ బిందె తేలేదా?" మూతి ముడుచుకుంది భార్యామణి.

❀❀

**"గుడికి** ఇంకా ఎంత దూరం ఉందోయ్..?" జంబులింగం అడిగాడు.

"ఇంకా రెండు మైళ్ళు ఉందండీ.."

"మరింకేం.. నువ్వో మైలూ, నేనో మైలూ నడిస్తే సరిపోతుందిగా..పద నడుద్దాం." తెలివిగా చెప్పాడు జంబులింగం.

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

### కామెడీ క్లబ్ కథలు — మల్లాది వెంకటకృష్ణమూర్తి

**"నా భార్యకి** చెవుడు వచ్చినట్లు నాకు అనుమానంగా ఉంది డాక్టర్.." చెప్పాడు జంబులింగం.

"ముందుగా ఇంటిదగ్గర ఈ పరీక్షచేయండి. మీ ఆవిడ వంటగదిలో అన్నం వండుతున్నప్పుడు ముందర పదిహేను అడుగుల దూరంలో నిలబడి 'అన్నంలోకి ఏంచేస్తున్నావు?' అని అడగండి. సమాధానం రాకపోతే ఈ సారి పదడుగుల దూరంలోకి వెళ్ళి మళ్ళీ అదే ప్రశ్న అడగండి. అప్పటికి జవాబురాకపోతే అయిదడుగుల దూరంలో నిలబడి మళ్ళీ అడగండి. అప్పటికీ ఆమె నుంచి సమాధానం రాకపోతే ఈ సారి ఆమెకి అతిదగ్గరగా నుంచుని అడగండి. ఆమె ఆ ప్రశ్నకి ఎంతదూరంనుంచి జవాబు చెప్పిందో నాకు చెప్పండి.."

అందుకు సమ్మతించి భర్త యింటికి వెళ్ళాడు. సరిగ్గా అదే సమయంలో ఆమె వంటగదిలో వంటచేస్తూ కనిపించింది. జంబులింగం ఆమెకి పదిహేను అడుగుల దూరంలో నిలబడి అడిగాడు.

"ఈ రోజు అన్నంలోకి ఏం చేస్తున్నావు?"

ఆమె నుంచి సమాధానం రాకపోవడంతో ఈ ఐదడుగులు ముందుకేసి అదే ప్రశ్న అడిగాడు. ఉహుఁ.. ఫలితంలేదు. మరో ఐదడుగులు ముందుకెళ్ళి అడిగినా ఆమె నుంచి సమాధానం రాలేదు. ఇంక చివరగా ఆమెకి పక్కన నుంచుని అడిగాడు " ఈ రోజు వంటలోకి ఏం చేస్తున్నావు?"

"పప్పుచారని మూడుసార్లు చెప్పాను. వినబడి చావడం లేదా?"

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**లెక్కల మేష్టారు** వ్యక్తిత్వ వికాసపాఠాలు చెబుతున్నారు.

" 'ఎ' అనే వ్యక్తి జీవితంలో విజయం సాధించాలంటే మూడు అంశాలు కావాలి. వాటిని ఎక్స్, వై, జెడ్ అనుకుంటే ఎక్స్ ఈక్వల్ టు కష్టపడి పనిచేయడం, వై ఈ క్వల్ టు చేసే పనిని ఇష్టపడి చేయడం.."

"మరి జెడ్ అంటే ఏమిటిసార్?" బుడుగు మధ్యలో కలిపించుకుని అడిగాడు.

"ఎదుటివాళ్ళు మాట్లాడేప్పుడు నోరుమూసుకుని ఉండడం..!" కోపంగా చెప్పాడు మేష్టారు.

**స్వామీజీ** ఉపన్యాసం చెబుతున్నారు..

"నాయనలారా.. సంసారం ఒక రథం లాంటిది. భార్యాభర్తలు రెండు చక్రాల్లాంటి వారు. ఈ సంసార రథాన్ని..."

"స్వామీజీ.. సంసారాన్ని రథంతో పోల్చడం తప్పనుకుంటాను.." మధ్యలో అందుకుంటూ అడిగాడు జంబులింగం.

"ఎందుకలా అనుకుంటున్నావు శిష్యా..?"

"రథం నడపడానికి ఇంధనం అవసరం లేదు. కానీ సంసారం నడవడానికి బోలెడన్ని డబ్బులు కావాలి. అందుకే సంసార బస్సు అనో, సంసార కారు అనో అంటే సమంజసంగా ఉంటుందనుకుంటున్నాను.."

**"మా ఆయన** స్కూటర్ మీద నన్ను ఎక్కించుకుని ఎన్ని మలుపులు తిప్పుతారో..!" గర్వంగా చెప్పింది రాణి.

"ఓస్..అంతేనా మా వారైతే స్కూటర్ లేకుండానే కొన్ని వేలమందికి ఒకేసారి ఎన్నెన్ని మలుపులు చూపిస్తారో..!"

"ఎలా?"

" మావారు టివి సీరియల్ కి కథలు వ్రాస్తార్లే..!"

**"తారాశ్రీ గారూ..** మీ ఎత్తు?" విలేఖరి అడుగుతున్నాడు.

"షూటింగ్‌లో ఉన్నప్పుడా?ఇంట్లో ఉన్నప్పుడా?"

"పోనీ మీ వెయిట్ చెబుతారా?"

"మేకప్ వేసుకున్నప్పుడా? మేకప్ వేసుకోకముందా?"

❀❀

**గవర్నమెంట్ ఉద్యోగం** నుంచి పదవీ విరమణచేస్తున్న సీనియర్ గుమాస్తా చిదంబరానికి కొలీగ్స్ అందరూ కలిసి సన్మానం చేశారు.

ఇంటికి వెళ్ళబోయే ముందు చిదంబరం తన మేనేజర్‌ని అడిగాడు.

"సార్.. ఒక్క విజ్ఞప్తి. నేను ఇంతకాలం పనిచేసిన ఈ టేబిల్‌ని నాకు ఇవ్వగలరా? గుర్తుగా మా ఇంట్లో పెట్టుకుంటాను.."

"టేబిలా..?"

"అవున్సార్.. మీకు తెలుసుకదా.. ఇన్నాళ్ళూ ఆ టేబిల్ కింద చేతులు పెట్టి సంపాయించిన డబ్బులతోనే కదా నేను ఇల్లు కట్టుకుంది..!" అమాయకంగా ఉన్నమాట చెప్పేశాడు చిదంబరం!

❀❀

**"సార్...** ఈ టివి బాగుచెయ్యడానికి..సుమారు వెయ్యిరూపాయలౌతుంది.."

"పోనీ ఓ పనిచేస్తావా? రెండువేలిస్తాను.. ఈ టివి బాగుచెయ్యడానికి ఓ నెలరోజులు పడుతుందని మా ఆవిడకి చెబుతావా?"

❀❀

**"ఏమయ్యా కాంపౌండర్....**మనం క్లినిక్ తెరిచి నెలదాటుతోంది. ఒక్క పేషెంటూ రాలేదు.."

"మనం ఈ సెకండ్ ఫ్లోర్ నుంచి గ్రౌండ్ ఫ్లోర్ కి మారిపోవాలి సార్.."

"ఎందుకలా..?"

"మరి ప్రస్తుతం మన క్లినిక్ కి రావడానికి 'పైకి వెళ్ళేందుకు దారి' అని రాసి పెట్టాం కదా..!"

❀❀

**"ఈ విషయం** చెప్పడానికి ఇంతదూరం ఎందుకండీ.. కాకితో కబురు చేస్తే నేనే వచ్చేవాడిని కదా!?"

"ఏం నీ కంటికి నేను కాకులతో కుక్కలతో మాట్లాడేవాడిలా కనిపిస్తున్నానా..!?"

❀❀

**టోపీ పెట్టుకుని** రోడ్డుమీద వెళుతున్న జంబులింగం వర్షం రాగానే టోపీ తీసి జేబులో పెట్టేసుకున్నాడు. ఇది గమనించిన ఒకాయన అడిగాడు.

"అదేమిటండీ.. టోపీ ఉంటే తల తడవకుండా ఉంటుంది కదా.. వర్షం రాగానే టోపీ తీసేశారేమిటీ?"

"అయ్యా..నాదసలే బట్ట తల.. వర్షానికి తడిసినా తొందరగా ఆరిపోతుంది. మరి టోపీ తడిస్తే ఆరడానికి చాలా సమయం పడుతుంది.."

"**ఏమోయ్..** ఎన్ని మందులు వాడినా ఆరోగ్యం కుదుట పడలేదని ఆ మధ్యన చెప్పావ్.. ఇప్పుడు శుభ్రంగా కనిపిస్తున్నావ్.. మందులు మార్చావా?"

"లేదు డాక్టర్‌ని మార్చాను..!"

"**అమ్మా..** మీ వారి అనారోగ్యానికి కారణం తెలిసింది.. రోజుకి మూడు నిద్రమాత్రలు వాడాలి..."

"ఎప్పుడెప్పుడు వెయ్యమంటారు?"

" నిద్రమాత్రలు వాడాల్సింది మీ వారికి కాదు.. మీరు వేసుకోవాలవి.!"

"**క్రిందటి** పంక్తిలోనే కూర్చుని భోజనం చేశారు కదండీ.. మళ్ళీ ఈ బంతిలో..?"

"నీకు జ్ఞాపకశక్తి అధికం అనుకుంటాను. నాకూ జీర్ణశక్తి అధికం.. మాట్లాడకుండా... వడ్డించెయ్.."




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

**రైల్లో ప్రయాణిస్తుండగా** ఒకామె రామాయణం పుస్తకం చదువుతూండడం, దేవుడ్ని నమ్మని ఓ నాస్తికుడు చూశాడు.

"ఎక్స్‌క్యూజ్ మి..మీరు అందులో చెప్పిన సోదంతా నమ్ముతున్నారా?" అడిగాడు ఆమెని.

"నమ్ముతాను. ఇది హైందవుల ఆరాధ్యగ్రంథం కదా" చెప్పిందామె.

"కోతిలాంటి మనిషి ఎక్కడైనా ఉంటాడా? వున్నా మాట్లాడగలడా? సముద్రాన్ని లంఘించగలడా? ఇదంతా నమ్ముతారా?"

"కోతిలాంటి మనిషి ఎక్కడైనా ఉంటాడా? ఉన్నా మాట్లాడగలడా? సముద్రాన్ని లంఘించగలడా? ఇదంతా నమ్ముతారా?"

"ఆంజనేయస్వామి గురించా మీరు చేప్పేది? నమ్ముతాను"

"కోతి మనిషిగా ఎలా ప్రవర్తించగలడు? లేదా మనిషికి కోతిలా తోక ఎలా ఉంటుంది?" ప్రశ్నించాడతను.

"నాకు నిజంగా తెలీదు. నేను స్వర్గానికి వెళ్ళాక ఆయన్నే అడిగి తెలుసుకుంటాను" చెప్పిందామె.

"ఒకవేళ ఆంజనేయుడు స్వర్గంలో లేకపోతే?" అడిగాడతను వెటకారంగా నవ్వుతూ.

"నరకంలో ఉంటే మీరే ఆయన్ని అడగచ్చు" నవ్వుతూ చెప్పిందామె.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**బ్యాంక్‌ను** చుట్టుముట్టిన పోలీసులు లోపలున్న దొంగలతో ఇలా అన్నారు..
"ఐదు నిమిషాలు టైమ్ ఇస్తున్నాము. మర్యాదగా బ్యాంక్ ను ఖాళీ చేయండి..!"
"ఆ పనిలోనే ఉన్నాం.." లోపల్నుంచి సమాధానం వచ్చింది.

❀❀

**"అమ్మా** మీ ఆయనతో యోగాసనాలు వేయించండి.. సిగరెట్లు తాగడం మానేస్తారు.." డాక్టర్ సలహా ఇచ్చాడు.
ఐదారు నెలల తర్వాత మళ్ళీ వచ్చిన ఆండాళమ్మని అడిగాడు డాక్టర్.
"ఏమ్మా.. మీ ఆయనలో ఏమైనా మార్పు కనిపించిందా?"
"కనిపించిందండీ.. ఇప్పుడూ శీర్షాసనం వేస్తూకూడా సిగిరెట్లు కాలుస్తున్నారు..."

❀❀

**అమ్మాయిలంతా** కలిసి కొత్తగా కాలేజీలో చేరిన అనూరాధని రాగింగ్ చేస్తున్నారు..
"మూడు బూతు మాటలు చెపితే కానీ ఈ రోజు నిన్ను వదలం.." అని బలవంతం చేశారందరూ..
గబగబా చెప్పింది అనూరాధ "టెలిఫోన్ బూతు, మిల్క్ బూతు, పోలింగ్ బూతు.."

❀❀

**మాస్టారు సతీసావిత్రి** పాఠం చెప్పాక అడిగారు.
"చెప్పండిరా.. ఈ కథలో నీతి ఏమిటి?"
"భార్య బారినుంచి భర్తని ఆ యముడు కూడా రక్షించలేడు.." బుడుగు ఠపీమని సమాధానమిచ్చాడు.

❀❀

**"మాయింటికి** ఎప్పుడూ బాగా డబ్బులున్న వాళ్ళే వస్తుంటారు తెలుసా..?"
బుడుగు చెప్పాడు.
"నిజమా..? మీ నాన్నగారు ఏంచేస్తుంటారు..?" పిడుగు అడిగాడు.
"అప్పులు చేస్తుంటారు.." బుడుగు సమాధానం.

❀❀

**బస్సు ప్రయాణంలో** పరిచయమైన అప్పారావుని సుబ్బారావు అడిగాడు.
"ఎంతమంది పిల్లలు?"
"ఇద్దరు.."
"పెళ్ళైందా?"
"ఏం ప్రశ్నండీ.. పెళ్ళికాకుండా పిల్లలు ఉంటారా?"
"అంత కోపం ఎందుకండీ.. పెళ్ళైందా అని అడిగింది - మీ పిల్లలకి .."

❀❀

**"ఏమిటీ..** మీ ఆవిడ ఎప్పుడూ నీమీద పెత్తనం చెలాయిస్తుందట గదా.. "
"ఎప్పుడూ అంటే ఎప్పుడూ కాదు.. రోజుకి రెండు పూటలు మాత్రమే.."
"అంటే..?"
"పగటి పూట, రాత్రిపూట.."

❀❀

**70 సంవత్సరాలు** కలిసి కాపురం చేసిన వృద్ధదంపతుల్ని ఇంటర్వ్యూ చెయ్యడానికి వచ్చాడో పత్రికా విలేఖరి..
"తాతగారూ.. మీరు చనిపోయాక స్వర్గానికి వెళ్ళాలనుకుంటున్నారా, నరకానికి వెళ్ళాలనుకుంటున్నారా?"
"నరకమైతేనే మంచిది నాయనా.. ఇన్నాళ్ళూ మీ బామ్మ సాహచర్యంలో అలవాటైపోయింది. మళ్ళీ స్వర్గమైతే కొత్తగా అలవాటు చేసుకోవాలి కదా"

❀❀

**"ఏరా బుడుగూ..** ఈ రోజు క్లాసులో ఏం చెప్పారు?"

"పెద్దల పట్ల వినయ విధేయతలతో ఎలా ఉండాలో చెప్పారు నాన్నా.."

"అలానా.. ఏదీ కాస్త వివరంగా చెప్పు.."

"ఆః.. ఏవిఁటీ చెప్పేది.. బళ్ళోనూ పాఠాలే. ఇంట్లోనూ పాఠాలే.. ఛీఛీ.. చిరాకొస్తోంది.."

❀❀

**"నన్ను ప్రాణానికి** ప్రాణంగా ప్రేమిస్తున్న అభినవ్‌కి ద్రోహం చేస్తున్నానేమో అనిపిస్తోంది.." లలిత చెప్పింది.

"అదేమిటి.. ఇంకొకరితో నీ పెళ్ళి నిశ్చయమైందా?" కమల అడిగింది.

"లేదు.. అభినవ్‌నే పెళ్ళి చేసుకోవలని నిశ్చయించుకున్నాను."

❀❀

**"అబ్బా..** ఆ స్వామీజీ గంటల తరబడి ఎలా మాట్లాడుతున్నారో.. ఎంత ఓపికో గదండీ..?"

"మాట్లాడే ఆయనకంటే ఆ చెత్తంతా వినే మనకి ఉండాలి ఆ ఓపిక అంతా..!"

❀❀

**"జంబులింగం** ఎప్పుడూ కొత్త కొత్త విషయాలు కనిపెడుతుంటాడు తెలుసా..?"

"నిజంగానా.. కొత్త కొత్త విషయాలంటే?"

"ఇస్త్రీ పెట్టె వెనెకాల ఆమ్లెట్ ఎలా వెయ్యాలో కనిపెట్టాడు ఈ మధ్యనే..!!"

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

**గుర్రపుస్వారీ** పిచ్చి ఉన్న ఒకతను ఓ రోజు తన గుర్రానికి అజీర్తి చేయడంతో వెటర్నరీ డాక్టర్ దగ్గరికి దగ్గరకి వెళ్ళాడు. అయితే ఆయన అర్జెంటుగా ఊరెళ్తున్నాడు. అందుచేత డాక్టర్ అతనికి ఒక మాత్ర, ఒక గొట్టం ఇచ్చి చెప్పాడు.

"ఈ మాత్రని గొట్టం చివరలో ఉంచి ఆ భాగాన్ని గుర్రం నోట్లో ఉంచండి. ఇవతలి చివరినుంచి గట్టిగా ఊదితే ఆ మాత్ర వెళ్ళి గుర్రం కడుపులో పడుతుంది. నేను ఊరినుంచి వచ్చాక కలుస్తాను."

డాక్టర్ ఊరినుంచి తిరిగొచ్చాక వాళ్ళ ఇంటికి వెళ్ళాడు. ఆయన మంచం మీద నాలుగు లంఖణాలతో చిక్కి శల్యమై కనిపించాడు.

"మీ గుర్రం ఎలా ఉంది? నేను చెప్పినట్లు చేశారా?" అడిగాడు వెటర్నరీ డాక్టర్.

"అయ్యా... మీరు చెప్పినట్లే చేశాను. కాని నాకన్నా ముందు గుర్రం గట్టిగా ఊదింది" చెప్పాడాయన.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"అవునోయ్** జంబులింగం మీ ఆవిడ టివి సీరియల్స్ ఎక్కువ చూస్తుందంటుంటావ్.. మరి సీరియల్స్ రాని సమయంలో..?"

"షాపులకెళ్ళి చీరలు చూస్తుంది..!"

❀❀

**ఒక పత్రికలో ప్రకటన**

" మా స్వీటు షాపులో పనిచెయ్యడానికి స్త్రీ, పురుషులు కావలెను.. అర్హత: కచ్చితంగా డయాబెటిస్ వ్యాధి ఉండితీరాలి.."

❀❀

**గజదొంగ** గంగుల్ని క్రాస్ ఎక్జామిన్ చేస్తున్న లాయర్ అడిగాడు..

"ఆ ఇంట్లో డబ్బుతో పాటు టివి, ఫ్రిజ్ లాంటివి కూడా ఎత్తుకెళ్ళావ్.. ఎందుకో చెప్పగలవా?"

"మా చిన్నప్పుడు మేష్టారు చెప్పారండీ.. మనిషి సుఖసంతోషాలతో ఉండాలంటే డబ్బు ఒక్కటే చాలదని.." గజదొంగ గంగులు వినయంగా చెప్పాడు.

❀❀

**ఒకాయన** జిరాక్స్ షాపు పెట్టుకుంటూ వెరైటీ కరపత్రంవేద్దామనుకుని ఓ తెలుగు మేష్టారి వదకెళ్ళాడు. ఆయన ఇలా రాసిచ్చాడు

"వినూత్నమైన జిరాక్స్ షాపు ఈ రోజే ప్రారంభం. ఇక్కడ ఏ భాషలోని డాక్యుమెంట్లయినా అందంగా కాపీలు తీయబడును.."

❀❀

**మేష్టారు** క్లాసులో జాతీయనాయకుల గొప్పదనం గురించి చెబుతున్నారు

"గాంధీ, నెహ్రూలాంటి మహానుభావుల అడుగుజాడల్లో మీరంతా నడవాలి.."

"అవి ఎప్పుడో చెరిగిపోయి ఉంటాయి కద సార్! ఎలా మరి?" బుడుగు ధర్మ సందేహం.!!

❀❀

**"బుడుగూ..** హుస్సేన్ సాగర్ లో బుద్ధ విగ్రహం ఒక చెయ్యి కడుపు మీదకి, ఒక చెయ్యి పైకి ఎందుకు చూపిస్తుందో చెప్పగలవా?"

"ఈ నీళ్ళు కడుపులోకి వెళితే పైకి పోతారని చెప్పడానికి.."

❀❀

**ఇద్దరు** పాతస్నేహితురాళ్ళు పెళ్ళయిన తర్వాత చాలా రోజులకి కలుసుకున్నారు. పిచ్చాపాటి మాట్లాడుకున్నాక ఒకామె రెండో ఆమెని అడిగింది.-

" మీ వారి గురించి చెప్పవే. సరదా మనిషేనా?"

"మంచివారే! కాకపోతే కొంచెం మోటు"

"మరి..మీ వారో?"

"రిమోటు"

"అంటే?"

"ఆయన ఉంటోంది అమెరికాలో..చాలా దూరం కదా!"

❀❀

**భోజనం** చేసి ఆఫీసుకి బయలుదేరుతున్న భర్తతో వంట ఇంట్లోంచి కంగారుగా వచ్చి అడిగింది భార్య

"ఏవండీ.. పెద్దబాలశిక్ష పుస్తకం ఎక్కడుంది? బల్లిశాస్త్రం చూడాలి అర్జెంటుగా"

"ఎక్కడ పడిందేవిటి బల్లి? నెత్తిమీదనా, చేతిమీదనా, కాలి మీదనా.. చెప్పు నాకు తెలుసు బల్లిశాస్త్రం..ఇట్టే చెప్పేస్తా.." అన్నాడు భర్త కుతూహలంగా..

"మీరు తిన్న అన్నం గిన్నెలో పడుందండీ.." అంటూ కంగారుగా చెప్పింది భార్య, అప్పుడే దొరికిన పెద్దబాల శిక్షలో బల్లిశాస్త్రం కోసం పేజీలు తిప్పుతూ..

❀❀

**ఇద్దరు** ప్రేమికులు పార్కులో మాట్లాడుకుంటూ కూర్చున్నారు. ఒక వ్యక్తి చెట్టు చాటునుంచి పదేపదే తమకేసి తొంగిచూడ్డం గమనించిన ప్రేమికుడు లేచివెళ్ళి "తండ్రిలాంటి వారు.. మీకిదేం బుద్ధి" అన్నాడు ఒకింత కోపంగా!

"తండ్రి లాంటి వాడిని కాదు బాబూ.. తండ్రినే.. ఆ పిల్లకి " అన్నాడా వ్యక్తి దీనంగా!

❀❀

**"ఒరే..బుడుగూ..** మీ అమ్మ ఏం చేస్తోంది?"

" ఉతికి ఆరేస్తోంది..!"

"ఎవర్ని.. మీ నాన్ననా? బట్టలనా?"

❀❀

**"బుడుగూ..** గాంధీతాత గురించి నీకు తెలిసిన విషయాలు చెప్పు"

"టీచర్.. గాంధీ గురించి తెలుసుకానీ, ఆయన తాత గురించి తెలీదు సార్!"

❀❀

**పోలీస్ స్టేషన్‌లోకి** హడావిడిగా పరుగెత్తుకొచ్చిన ఒకావిడ అక్కడి హెడ్ కానిస్టేబుల్‌తో "సార్! మా ఆయన బంగాళ దుంపలు తెస్తానని రెండురోజుల క్రితం మార్కెట్ కి వెళ్ళాడు. ఇంతవరకూ రాలేదు. ఏం చెయ్యాలో తోచక మీకు కంప్లెయింట్ చేద్దామని వచ్చాను"

"బంగాళాదుంపలు కాకపోతే ఇంకోకూర ఏదైనా చేసుకోకపోయావా అమ్మా! దానికోసం ఇంత దూరం రావాలా?" విసుక్కున్నాడు హెడ్ కానిస్టేబుల్.

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

**ఒక కస్టమర్** తమ కాలనీలో పెట్టిన మటన్ షాపు త్వరగా అభివృద్ధిచెందడం గమనించాడు. ఓ రోజు అతను ఆ షాపు యజమానిని అతని విజయరహస్యం ఏమిటని అడిగాడు.

"ఆ రహస్యం నేనెవరికీ చెప్పను. కానీ మీరు నా కస్టమర్ కాబట్టి మీకు మాత్రం చెబుతాను.." అని గొంతు తగ్గించి ఇలా చెప్పాడు. "నేను విలువైన చేప తలలు అమ్ముతాను. అవి ఎన్ని ఎక్కువ తింటే అంతగా మెదడు చురుకుగా పనిచేస్తుంది."

"అలాగా..అయితే నేనూ కొనుక్కుంటాను. ఖరీదు ఎంత?"

"ఆ ఁ.. ఎంత.. ఒకో చేపతల ఖరీదు పన్నెండు రూపాయలు మాత్రమే.."

ఆ కస్టమర్ ఆ రోజునుంచి రోజుకో మూడు చేపతలలు కొని తినసాగాడు. వారం తర్వాత ఓ రోజు ఆ కస్టమర్ ఆ షాపు యజమాని దగ్గరకి వచ్చి చెప్పాడు, తను చేపతలలు తిన్నా తన తెలివి పెరగలేదని. పైగా వాటి రుచి బాగా లేదని.

"సరిపడా తినలేదు మీరు.."

మరో వారంపాటు అతను రోజుకి ఆరు చేప తలలు చొప్పున కొనుక్కుని తీసుకెళ్ళి తిన్నాక, మళ్ళీ ఆ షాపు యజమాని దగ్గరకి కోపంగా వచ్చి చెప్పాడు.

"నీవు ఒక్కో చేపతలని పన్నెండు రూపాయలకు అమ్ముతున్నావు. కాని అవి మార్కెట్లో డజను పన్నెండు రూపాయలకి అమ్ముతున్నారు..నువ్వు నన్ను మోసం చేస్తున్నావు.."

"చూశారా? అవి సరిపడా తినడం వల్ల మీలో తెలివి పెరిగింది.." మెచ్చుకున్నాడా దుకాణం యజమాని.! ****

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"అవునూ ..అప్పారావ్..** మీ ఇంటి పక్కనే ఉంటున్న జాంబవతిని ప్రేమిస్తున్నావటగదా.. ఎందాకా వచ్చిందేమిటి మీ ప్రేమ?"

"ఇదుగో ఇప్పుడు నీదాకా వచ్చింది. ఇంక వూరందరికీ తెలియడమే తరువాయి..!"

❀❀

కొడుకు స్కూల్లో చేసిన ఏదో నిర్వాకం తెల్సుకున్న జంబులింగం కోపంతో ఊగిపోతున్నాడు.. భార్యతో..." చూశావా నీ సుపుత్రుడు ఏం ఏం చేశాడో..? నా పరువు గంగలో కలిపేశాడు..." అన్నాడు.

"నిజమా.. మనకి తెలీకుండా కాశీ ఎప్పుడెళ్ళాడండీ..!?"

❀❀

సినిమా హాల్లో రద్దీగా ఉంది. సీటు వెదుక్కోవడంలో ఓ ముసలావిడ మీద పడ్డాడు జంబులింగం. ఆవిడ గఁయ్ మంటూ లేచింది.

" బుద్ధుందా లేదా? కాస్త మనిషిని చూసి పడు.."

"చూసి పడేట్లయితే మీ మీదెందుకు పడతాను..!?"

❀❀

భిక్షపతి తను ప్రేమించిన అప్పలమ్మతో మొరపెట్టుకుంటున్నాడు..

"అప్పీ నన్ను నమ్ము.. నన్ను పెళ్ళి చేసుకుంటే నువ్వు నేలమీద నడవకుండా చూసుకుంటాను.."

"నాకు తెలుసులేవో.. నీకున్నది రిక్షా ఒక్కటేనని!"

❀❀

పెళ్ళయి అత్తవారింటికి వెళుతున్న అమ్మాయి వాళ్ళ అమ్మను వాటేసుకుని ఏడుస్తోంది.

"తప్పమ్మా అలా ఏడవకూడదు.. నవ్వుతూ ఆ నందంగా అత్తారింటికి వెళ్ళాలి. నేనుకూడా ఒకప్పుడు ఇలాగే మా అమ్మా, నాన్నని వదిలి మీ నాన్నతో వచ్చాను తల్లీ.."

కూతురు వెక్కి వెక్కి ఏడుస్తూ అంది.."నువ్వైతే డాడీతో వచ్చావు! కానీ నేను.. అసలు ముక్కూ మొహం తెలియని అబ్బాయితో వెళుతున్నాను కదా!"

❀❀

"నీకు తెలుసా.. సీత రాముడితో వనవాసానికి ఎందుకు వెళ్ళిందో?"

"తెలుసు.. ఎందుకంటే ఆమె రాముణ్ణి విడిచి ఉండలేదు కనుక.. "

"అబ్బే అదేం కాదు.. అయోధ్యలో ఉండి ముగ్గురు అత్తగార్లతో వేగేకంటే అడవే మేలని ఆ పని చేసింది.."

❀❀

న్యాయమూర్తి పరంజ్యోతి తీర్పు చెబుతూ

" నీకు ఇద్దరు భార్యలు ఉన్నట్లు రుజువు కానందున నిన్ను విడుదల చేస్తున్నాం. ఇంక ఇంటికి వెళ్ళవచ్చు.." అన్నాడు.

" ఏ భార్య ఇంటికి సార్?" ముద్దాయి అమాయకంగా అడిగాడు.

❀❀

జంబులింగం హోటల్‌కి వచ్చాడు. సప్లయర్ మెనూ కార్డు ఇచ్చి వెళ్ళిపోయాడు. ఎంతసేపటికీ తిరిగి రాక పోయేసరికి జంబులింగం సప్లయర్ కోసం చూశాడు. సప్లయర్ దూరంగా వీపు గోక్కుంటు కనిపించాడు. అతన్ని పిల్చి జంబులింగం అన్నాడు

" ఏం బాబూ దురదగానీ ఉందేమిటి?"

"మెనూలో చూసుకోండి సార్.. అందులో ఉంటే చెప్పండి.. తెచ్చి పెడతా..."

❀❀

"ఏమోయ్ జంబులింగం.. ఇంటికి దీపం ఇల్లాలే అని పెళ్ళి చేసుకున్నావ్ కదా..! ఎలా ఉందేమిటి కాపురం..?"

"ఆ దీపంతో కొంప తగలడిపోతోంది..!"

❀❀

చాలా రోజులకి ఎదురుపడిన గజదొంగ గంగులుతో ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి అన్నాడు.. " ఏరా.. ఇంతకుముందు ఎవర్నిబడితే వాళ్ళని దోచుకునే వాడివి.. ఇప్పుడేమన్నా మారావా?"

"అవును సార్.. మారిపోయాను.. ఇప్పుడు దేవుణ్ని మాత్రమే నమ్ముకుంటున్నాను.."

"అంటే భక్తుడివై పోయావన్నమాట..!"

"ఎంతమాట సార్. కులవృత్తి అంతతొందరగా ఎలా మానేస్తాను సార్.. ప్రస్తుతం దేవాలయాల్లో మాత్రమే దొంగతనం చేస్తున్నాను.."

❀❀




# నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**ముగ్గురు నేరస్థులకి** తలో పాతికేళ్ళ జైలు శిక్ష పడింది. అదీ ఒంటరిగా సెల్ లో గడిపే శిక్ష. రూల్ ప్రకారం ఎవరేది అడిగితే అది వారికివ్వాలి. ఆ ప్రకారం జైల్ సూపరింటిండెంట్ మొదటి అతను అడిగిన పుస్తకాలు, రెండో అతను అడిగిన వీణ, మూడో అతను అడిగిన సిగరెట్టు పెట్టెలు వాళ్ళకిచ్చాడు.

పాతికేళ్ళ తర్వాత మొదటతని సెల్ తలుపు తెరిస్తే అతను చెప్పాడు

"నేనింతకాలం ఈ పుస్తకాలు చదివి ఇంజినీర్నయ్యాను. నేను ఇళ్ళు , డేమ్ లు నిర్మించగలను."

రెండో అతని సెల్ తలుపు తెరిస్తే ఆ ఖైదీ అద్భుతంగా వీణ వాయిస్తూ కనిపించాడు.

ఇక మూడో అతని సెల్ తలుపు తెరవగానే అతనాత్రంగా అడిగాడు

"ఎవరి దగ్గరయినా అగ్గిపెట్టె ఉంటే ఇవ్వండి.."

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"పెద్దయ్యాక** ఏమవ్వాలనుకుంటున్నావురా బుడుగూ..?" టీచర్ అడిగింది.

"నేను కూడా మా నాన్నలాగే డాక్టర్ కావాలని కోరుకుంటున్నాను"

"మీ నాన్న ఏదో ఆఫీసులో క్లర్క్ అని చెప్పినట్లు గుర్తు.."

"అదేమేడమ్ నేను చెప్పేది.. ఆయన కూడా డాక్టర్ అవాలనే కోరుకున్నారు.."

❀❀

**"బుడుగూ..** agree కి వ్యతిరేక పదం ఏమిటి?"

"disagree సార్.."

"గుడ్! మరి cover కి వ్యతిరేక పదం ఏమిటి?"

"discover"!!

❀❀

**"డాక్టర్..** అదేమిటో నాలో నేనే మాట్లాడేసుకుంటున్నాను ఒక్కోసారి.. అర్థం కావడం లేదు. ఏదైనా మందివ్వండి ప్లీజ్..!"

"మరేం ఫరవాలేదు.. చాలామంది ఇలాగే మాట్లాడేసుకుంటారు.."

"అదికాదు డాక్టర్! నాలో నేను హిందీలో మాట్లాడేసుకుంటున్నాను. నాకు హిందీ తెలీదు. దాంతో నాకు ఒక్క ముక్క కూడా అర్థమయ్యి చావడం లేదు.."

❀❀

**జడ్జి:(దొంగతో)** నువ్వేం దొంగతనం చేశావు?

దొంగ: రెండు మీటర్ల వైరు సార్!

జడ్జి: ఇంత చిన్న విషయానికే నిన్ను అరెస్ట్ చేశారా?

దొంగ: ఆ వైరు చివర ఒక కలర్ టివి ఉంది సార్!

❀❀

**"మా అబ్బాయికి** బాగా బరువైన బూట్లు ఉంటే చూపించండి.." షాపు అతన్ని అడిగాడు జంబులింగం.

"అంత బరువైనవా? ఎందుకండీ..?"

" ఏ ఆడపిల్ల కనిపించినా ఊహల్లో తేలిపోతుంటాడు. అందుకని.."

**"ఏమిటే** మీ వారి చేత ఇంటిముందు ముగ్గులు వేయిస్తున్నావట?"

"అవునే.. మావారు ఇంట్లో పనులన్నీ ఆడవాళ్ళు , బయట పనులన్నీ మగవాళ్ళు చెయ్యాలన్నారు.. అందుకే ఇంటి బయట ముగ్గులు ఆయనే వేస్తున్నారు.."

**"అవునా వెంగ్రళావ్..** పెళ్ళి చూపులకెళ్ళావట.. పెళ్ళికూతుర్ని ఏం అడిగావ్?"

"నా బొంద.. నేను అడగడానికి సమయమెక్కడిది? ఆ అమ్మాయి టివి. యాంకరట.. ఒన్ వే టాకింగే!!"

**పుట్టింటికి** వెళుతూ భర్తని అడిగింది జంబులింగం భార్య

"అక్కడికి చేరగానే టెలిగ్రామ్ ఇస్తాను లెండి.."

"వద్దులే.. ఇక్కడికి వచ్చే ముందు ఇవ్వు చాలు..!" జంబులింగం సమాధానం.

**"ఆపరేషన్** థియేటర్‌కి దారెటండీ?"

"ఎందుకూ?"

"డాక్టర్ పరబ్రహ్మంగారు మా నాన్నగారికి ఆపరేషన్ చేస్తున్నారు.. అందుకని.."

"ఓ..పరబ్రహ్మంగారా! అలా ఐతే ఆపరేషన్ థియేటర్‌కి కాదు, మార్చురీ దగ్గరకి వెళ్ళడం మంచిది..!"

**ఒకాయన** హోటల్‌కి వెళ్ళి సప్లయర్‌ని "ఏమున్నాయి?" అని అడిగాడు. ఉన్నవన్నీ లిస్ట్ చెప్పాడు సప్లయర్.

"ఒక్కటి సరైంది లేదు.. మీ మేనేజర్ని తీసుకురా.."

వెంటనే సప్లయర్ నిర్లిప్తంగా "చట్నీతోనా? సాంబారుతోనా సార్?"

❀❀

**"హలో సార్..** నేనండీ.. హెల్త్ ఆఫీసర్‌గారి అబ్బాయిని. మా నాన్నకి హెల్త్ బాగోలేదు డాక్టర్ గారూ.. మీరు త్వరగా రావాలి.."

"నేను డాక్టర్‌గారి అబ్బాయిని మాట్లాడుతున్నానండీ.. ఇద్దరు పోలీసుల్ని ఎవరో దొంగలు కొట్టి పారిపోయారట. ఆ పోలీసులకు గాయాలు తగిలితే కట్టుకట్టడానికి వెళ్ళారు డాక్టర్ గారు.."

❀❀

**"బుడుగూ..** గుర్రం మీద వ్యాసం వ్రాసుకురమ్మన్నాను.. వ్రాసావా?"

"లేదండి.. వ్యాసం వ్రాస్తుంటే గుర్రం తన్నిందండీ.."

❀❀

**"అవును.** ఆ డాక్టర్ దేవదాసుగారు ప్రిస్క్రిప్షన్ ఏం రాశారో తెలుసా?"

"ఏం రాశారు?"

"తను రాసిన టానిక్ రోజుకి మూడు పెగ్గులు వేసుకోమని .."

❀❀

**"బుడుగూ..** నువ్వు చూస్తుండగా ఒకరు బావిలో పడ్డారనుకో.. అప్పుడేం చేస్తావు?"

"ఏం చేస్తాం సార్..! చూస్తూ కూర్చుంటానంతే.."

"అదేంటి? ఎవరో ఒకరు తియ్యకపోతే అతను పైకి ఎలా వస్తాడు?"

"మీరే అన్నారుగా సార్.. ఎవరంతట వాళ్ళే కష్టపడి పైకి రావాలని.."




## నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**తమ పెంపుడు** కుక్కల గురించి ఇద్దరాడవాళ్ళు గొప్పలు చెప్పుకుంటున్నారు.

ఒకావిడ చెప్పింది.

"మా టామీ ఎంత తెలివైందంటే, ఉదయం న్యూస్ పేపర్ బోయ్ పేపర్ వెయ్యగానే, మిల్క్ ఏజెంట్ పాల పేకెట్ వెయ్యగానే వాటిని తెచ్చిస్తుంది. "

"నాకు తెలుసా సంగతి.." చెప్పింది రెండో ఆవిడ.

"ఎలా తెలుసు?" అడిగింది మొదటావిడ.

"మా కుక్కపిల్ల జాకీ చెప్పింది..!"

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

" సర్వర్.. కాఫీలో ఏదో పడినట్లుంది. వెధవ వాసనొస్తోంది. కాస్త తాగి చూడు.."
"నాకంత  కర్మ పట్టలేదు సార్!"

❀❀

"ఆపరేషన్ ఫెయిలై పేషెంట్ చనిపోతే వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉచితంగా ఈ ఆసుపత్రిలో ఉద్యోగం ఇస్తారు మా డాక్టర్ గారు.."
"అద్గదీ..సంగతి.. విషయం ఇప్పుడు తెలిసింది. ఇంత చిన్న ఆసుపత్రిలో నాలుగు వందలమంది పనిచేస్తున్నారేమిటా అని ముందే అనుమానం వచ్చింది..!"

❀❀

"నిన్న నేను వేగంగా రాంగ్ సైడ్ లో వెళ్ళినా పోలీసులు పట్టించుకోలేదు తెలుసా?"
"ఎంచేత?"
"అప్పుడు నేను డ్రైవ్ చెయ్యడం లేదు, పరిగెత్తుకుంటూ వెళ్తున్నాను..."

❀❀

రాధ తన ప్రియుడు శేఖర్‌తో "సారీ.. శేఖర్.. నాకు అమ్మా నాన్నలు వేరే సంబంధం చూసేశారు.."
"నిజంగానా? ఐతే నేను అదృష్టవంతుడ్నే.. శారదకి అన్యాయం చేయాల్సి వస్తుందేమోనని తెగ బాధపడుతున్నా.."

❀❀

"ఇంత సేపటి వరకూ నిద్రపోతున్నారు. ఆఫీస్‌కి వెళ్ళాల్సిన అవసరం లేదా?" జంబులింగాన్ని అడిగింది భార్య ఆండాళమ్మ.

జంబులింగం త్రుళ్ళిపడి లేచి " అయ్యబాబోయ్! ఇది ఆఫీసు కాదా?" అన్నాడు.

❀❀

"బాబూ.. నాన్నగారు ఇంట్లో ఉన్నారా?"

"నిద్రపోతున్నారండీ.."

"ఉన్నారా.. అని మాత్రమే అడిగాను బాబూ.."

"భలేవారేనండీ.. ఉన్నారు అని చెబితే వెంటనే 'ఏం చేస్తున్నారు?' అని అడగరా ఏమిటి.."

❀❀

"అవును కమలా.. ఆ సుబ్బారావుగారు హాస్పిటల్లో నాలుగు రోజులున్నారు. నిన్ననే చనిపోయారంట.. కారణమేమిటై ఉంటుందంటావ్?"

" ఇంకేముందీ.. ఆయన్ని ట్రీట్ చేసిన డాక్టరే..!"

❀❀

"అవును సిస్టర్. ఏమిటీ ఈ ఆపరేషన్ గదినిండా పూలూ, అక్కడక్కడా కొబ్బరి కాయలూ..? గది గానీ కొత్తగా కట్టారా?" ఆపరేషన్ చేయించుకోబోతున్న జంబులింగం నర్సుని అడిగాడు.

"భలేవారే.. ఆ మాత్రం అర్థం కాలేదా? డాక్టర్ గారికిది మొట్టమొదటి ఆపరేషన్..!" నర్సు చల్లగా సమాధానం చెప్పింది.

❀❀

"మీ యిద్దరూ భార్యా భర్తలంటే నమ్మబుద్ధి కావడం లేదు.." మంజులా లాడ్జిలో దొరికిన ఇద్దరిని ప్రశ్నిస్తూ అన్నాడు ఎస్.ఐ.

"నిజమే సార్.. నేను కమలకి భర్తనీ, తనేమో సుబ్బారావుకి భార్య. .."

❀❀

"చెయ్యి నొప్పులు ఇలా ఉన్నాయ్.. పాపారావు గారూ?" డాక్టర్ అడిగాడు.

"ఎడమ చెయ్యి పేక ముక్కల్ని పట్టుకోస్తున్నది కానీ కుడిచెయ్యి పేకముక్కల్ని తియ్యనివ్వడం లేదు సార్.." బాధగా చెప్పాడు పేకాట పాపారావు..!

❀❀

"మా వాడు లెక్కల్లో జీనియస్సే కానీ జి.కె.లో చాలా పూర్.." మిత్రుడితో చెప్పాడు జంబులింగం.

"ఎందుకనీ?" అడిగాడు మిత్రుడు.

"లెటర్ మీద ఎడ్రెస్‌లో ఇంటినంబర్ 100/2 అని వ్రాయంటే 'అలా ఎందుకు ఇంటినెంబర్ 50 అని వ్రాయొచ్చుకదా' అని వాదిస్తున్నాడు.."

❀❀

"రోజూ వచ్చే ఈ టిప్ కలెక్షన్ తో ఏం చేస్తావోయ్..?" హోటల్ సర్వర్ ని అడిగాడు జంబులింగం.

"మంచి హోటల్‌కి వెళ్ళి భోజనం చేస్తాను సార్.."

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**భారతదేశ ప్రధాని** నుంచి ఓ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో పనిచేసే ఓ సూపర్‌వైజర్‌కి వెంటనే తన దగ్గరకి రమ్మని ఆహ్వానం వచ్చింది.

ఆ ఉత్తరం పట్టుకుని అతను పి.యమ్ దగ్గరకి వెళ్ళగానే ఆయన అతనికి లక్షరూపాయల చెక్ ఇచ్చి ఓ బిరుదు ప్రదానం చేశాడు.

"దేనికి? నేనేం చేశానని ఈ గౌరవానికి నన్ను ఎన్నుకున్నారు?" ప్రశ్నించాడతను ఆశ్చర్యంగా.

"క్రిందటి వారం ఉగ్రవాదులు నా నివాసాన్ని డైనమైట్‌తో పేల్చివేయాలని ప్రయత్నించారు. వారి ప్రయత్నానికి నీవు అడ్డుపడ్డందుకు.." వివరించాడు పి.ఎమ్.

"అదేమిటి? నాకసలా విషయమే తెలీదే?" తెల్లబోయాడతను.

"నువ్వు బావున్నాయని పాస్ చేసిన అగ్గిపుల్లలు వెలగలేదు.." జవాబు చెప్పాడు పి.ఎమ్.

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఏరా..** తన వెంటపడుతున్నావని మాధవి నీ పళ్ళు రాలకొట్టిందట గదా..! ఇంకనైనా ఆమె వెంట పడడం మానవా?"

"ఇంకా ఆరు పళ్ళు మిగిలాయి కదరా..!"

❀❀

**జంబులింగం** భార్యతో సినిమాకి వెళ్ళాడు. ఆవిడ కూర్చున్న సీటుపై తలపెట్టి నిద్రపోతున్నాడు వెనక సీట్లోని వ్యక్తి. జంబులింగం అతన్ని లేపి "ఏమయ్యా.. నా భార్య కూర్చున్న సీటుమీద మీరు.." అని చెప్పబోతుండగా అతను " నాకు తెలుసులేవయ్యా.. కాళ్ళు పెట్టకూడదు.. అందుకే తల పెట్టి నిద్రపోతున్నాను.." అంటూ గొణిగాడు.

❀❀

**"చిన్నమ్మాయికి** పెళ్ళి చేస్తేనే కానీ తను కాపురానికి వెళ్ళనంటోంది మన పెద్దమ్మాయి.. కారణమేమిటంటావ్?" అడిగాడు జంబులింగం.

"చిన్నదాని కెంత కట్నం ఇస్తారో చూసి వెళ్ళాలని దాని ప్లాన్ అట!" భార్య చెప్పింది.

❀❀

**"ఏమిటే..ఛాయా..** నీకు ఐదుగురు పిల్లలా? ఈ కాలంలో కూడా.." శాంతమ్మ అడిగింది.

"ఏం చెయ్యమంటావు శాంతమ్మా.. 'కుటుంబనియంత్రణ ఆపరేషన్ నువ్వు చేయించుకోవాలంటే నువ్వు చేయించుకోవాలని - నేనూ మా వారూ పోట్లాడుకుని ఓ నిర్ణయానికి వచ్చేలోగా ఐదుగురు పిల్లలు పుట్టారు.."

❀❀

"**అబ్బా..** ఎంత ఓపికయ్యా.. జంబులింగం.. ఎన్ని గంటలైనా అలా మాట్లాడూతూనే ఉంటావ్?"
"ఓపిక అనేది నాకు కాదు.. వినేవాడికి ఉండాలంతే..!"

" **ఆ పక్కింటాయన్ని చూడండి..** భార్యని పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాడు.."
"అవునే మరి ఆయనది పూల వ్యాపారం.. మరి నాదేమో బొగ్గుల వ్యాపారమయ్యే.."

"**మధ్యాహ్నం** స్టీలు సామాన్లు కొన్నాను. ఎలా ఉన్నాయండీ.." భార్య అడిగింది జంబులింగాన్ని.
"బావున్నాయి.. ఎంత పెట్టి కొన్నావేంటి?" జంబులింగం ప్రశ్నించాడు.
" ఈ చిన్న గిన్నె ఏమో మూడు చీరెలు, మధ్యదేమో నాలుగు ఫ్యాంటులు , రెండు షర్టులు, పెద్దదేమో రెండు పట్టుచీరెలు, మూడు జతల బట్టలూను.."

"**జంబులింగం గారూ..** చెయ్యి నొప్పులు ఎలా ఉన్నాయి?" డాక్టర్ ప్రశ్నించాడు.
"ఎడమ చెయ్యి పేకముక్కల్ని పట్టుకోనిస్తున్నది కాని కుడిచెయ్యి ముక్కల్ని తియ్యనివ్వడం లేదు డాక్టర్..!" బాధగా చెప్పాడు జంబులింగం.

"**ఏమ్మా సూర్యాకాంతం..** ఈ మధ్య మీ అబ్బాయి షాపు ఓపెన్ చేశాట్ట కదా.. మమ్మల్ని పిలవలేదే..!?"
"వాడు ఓపెన్ చేసింది అర్ధరాత్రి పూట.. అది వేరే వాళ్ళ షాపుని.. ఎలా పిలవమంటావు సత్యభామా!"

**"నా జీతంలో** వందరూపాయలు తక్కువ వచ్చాయి.." జంబులింగం కాషియర్ తో చెప్పాడు..

కాషియర్ లెక్కల పుస్తకం చూసి "క్రిందటి నెలలో వందరూపాయలు ఎక్కువ వచ్చాయి. అప్పుడేం అడగలేదే మరి?"

" ఏదో మొదటి తప్పు కదా అని వదిలేశాను. మరీ ఇలా అస్తమానం తప్పులు చేస్తుంటే అడగకుండా ఉంటామా?" జంబులింగం విసుకున్నాడు.

ꕥꕥ

**రద్దీగా ఉన్న** బస్సులో నిలబడి ప్రయాణం చేసున్న శ్రీదేవి నడుం మీద చెయ్యి వేశాడో కుర్రాడు..

"ఏయ్ మిస్టర్.. ఏం చేస్తున్నావ్?" కోపంగా ప్రశ్నించింది శ్రీదేవి.

"బి.కామ్ ఫైనలియర్.." చెప్పాడతను.

ꕥꕥ

**మంత్రిగారు** సెక్రటరీని పిలిచి "ఆ కుంభకోణంలో ప్రతిపక్ష నాయకుడికి పెద్దపాత్ర ఉందంటూ అన్ని పేపర్లలో బాగా పబ్లిసిటీ వచ్చేలా చూడమన్నాను. ఏం చేశావు? వివరాలు అన్ని పేపర్లకీ ఇచ్చావా?" అడిగాడు.

"బాగా పబ్లిసిటీ రావాలన్నారు కదా. అందుకే వివరాలని ఎవరికీ ఇవ్వకుండా లీక్ చేశాను..!" సెక్రటరీ గర్వంగా చెప్పాడు.

ꕥꕥ